జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :31 పేజీలు 8 వెల : 5 గురువారం 23 అక్టోబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానెల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV

Contact : 94401 40418, 63038 17489


2లో..

## తిరుమలలో కుండపోత వర్షం

జలమయం అయిన మాడవీధులు

కనువిందు చేస్తున్న జలపాతాలు



# పెట్టుబులు లక్ష్యంగా చంద్రబాబు సమావేశాలు

తొలిరోజు పలు రంగాల ప్రముఖులతో చర్చలు

ప్రధాని మోడీ చొరవతో దేశంలో విప్లవాత్మక మార్పులు

చంద్రబాబుకు ప్రవాసుల ఘనస్వాగతం

అమరావతి,అక్టోబర్22(ఆర్ఎన్ఎ):దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ రంగాలకు చెందిన సంస్థలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చంద్రబాబు చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను చంద్రబాబు వారికి వివరించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యూఏఈలో తన తొలిరోజు పర్యటనను బుధవారం ప్రారంభించారు. దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబీలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌లతో న వ మా వే శ మ య్యా రు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని సీఎం అన్నారు. భారతదేశం బ్రాండ్‌ను.. ప్రధాని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రధాని మోదీ పర్యటించినన్ని దేశాలు మరే ఇతర ప్రధాని పర్యటించలేదని చెప్పారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం - పెట్టుబడులు పెరగడానికి ప్రధాని కృషే కారణమని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ కు ఉన్న 1054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టినట్టు వెల్లడించారు.



# బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీని రద్దు చేస్తాం

## అధికారంలోకి రాగానే చర్యలు

### మత్స్యకా ఆందోళనకారులకు బొత్స హామీ

**అనకాపల్లి:** ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. బుధవారం వైఎస్సార్‌సీపీ బృందం వాళ్లను పరామర్శించి సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన అనంతరం బొత్స మీడియాతో మాట్లాడుతూ.. మత్స్యకారులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని వైఎస్ జగన్‌కు వివరించారు. ఆయన ఆదేశాలతోనే మేం ఇక్కడికి వచ్చాం. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. కూటమి ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండని హెచ్చరించారు. మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం అంటూ పలువురు బొత్స వద్ద వాపోయారు. ఈ సందర్భంగా మత్స్యకారులున ఉద్దేశిస్తూ బొత్స మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మీ కోరికను నెరవేరుస్తారు. ఈ పోరాటంలో కూటమి ప్రభుత్వం పెడుతున్న కేసులను.. జగన్ అధికారంలోకి వచ్చాక తొలగిస్తారు. మీతో పాటు మేము పోరాటం చేస్తాం. మీకు అండగా మేముంటాం. తప్పు చేసిన కూటమికి శిక్ష తప్పదు. మీరు చెప్పిన ప్రతి మాటను వైఎస్ జగన్ దృష్టికి వెళ్తాం. త్వరలో రాజయ్యపేటకు జగన్ వస్తారని బొత్స తెలిపారు. ఃరాజయ్యపేట దీక్షాశిబిరానికి వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లనీయకుండా పోలీసులు ఆంక్షలను విధించారు. అయితే వాటిని దాటుకుని నేతలు అక్కడికి చేరుకున్నారు. దీనిపై బొత్స మాట్లాడుతూ.. రాజయ్యపేట పర్యటనపై అనేక ఆంక్షలు పెట్టారు. కనీస మానవత్వం లేకుండా కూటమి వ్యవహరిస్తోంది. గ్రామస్తులను ఆధార్ కార్డులు చూపించమని అడుగుతున్నారు. ఏమైనా సంఘ విద్రోహశక్తులా అని బొత్స నిలదీశారు.


2లో..

## అత్యాచారలకు పాల్పడితే కఠిన శిక్షలు

మహిళల జోలికి వస్తే ఉక్కుపాదంతో అణచివేస్తాం

గురుకుల పాఠశాల విద్యార్థిని ఘటనపై లోకేశ్


2లో..

## కూటమి వచ్చాక పెట్టుబడుల వెల్లువ

5వరకు ఇళ్లకు దరఖాస్తులకు అవకాశం

గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి

# బంగారం వెండి ధరల్లో దిద్దుబాటు


2లో..

బంగారం 9వేలు. వెండి 7వేల తగ్గుదల

ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు



2లో..

## అమెజాన్‌లో భారీగా ఉద్యోగాల కోత

రోబోలతో పనిచేసేలా ప్లానింగ్


2లో..

## సకాలంలో మేడారం మహాజాతర ఏర్పాట్లు

అధికారులతో సమీక్షించిన గిరిజన శాఖ కార్యదర్శి

## గాలి మాటలతో ఎంతకాలం మోసం

మాటలు ఘనం..పాలన ఆచరణలో శూన్యం

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు


2లో..



ఆధునిక పద్ధతుల్లో అవసరాల మేరకు నిర్మాణాలు

ఆస్పత్రికి అసవరమైన వైద్య పరికారలు సిద్ధం చేయాలి

ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

## రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

బిసి రిజర్వేషన్లు..స్థానిక ఎన్నికలపై చర్చ

కీలక నీర్ణయాలు తీసుకునే అవకాశం

ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం.


2లో..

## తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

సిఎం ఆదేశాలతో తక్షణ చర్యలు

ఆగమేఘాలమీద రవాణా శాఖ నిర్ణయం

నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు



2లో..

## రూపాయి బలోపేతానికి ఆర్‌బీఐ చర్యలు

## బంగారం వెండి ధరల్లో దిద్దుబాటు

హైదరాబాద్ రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,25,250కి పడిపోయింది. 22 క్యారెట్ల ధర రూ.1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ.7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ.1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ.28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది. వెండి ధర 47.84 డాలర్లకు చేరింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## తిరుమలలో కుండపోత వర్షం

తిరుమల: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుమలలో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో భక్తులు తడిసి ముద్దవుతున్నారు. మరోవైపు తిరుమలలో చలి తీవ్రత పెరిగింది. తిరుమల మాడవీధులన్నీ జలమయం అయ్యాయి. భక్తులు వర్షంలో తడుస్తూనే దర్శనాలకు పరుగెత్తారు. కుండపోత వర్షానికి చలి తోడు కావడంతో భక్తులు వణికి పోయారు. వర్షం ప్రభావం నేపథ్యంలో ఘాట్ రోడ్‌లో ప్రయాణించే వాహనాల డ్రైవర్లను తితిదే అప్రమత్తం చేసింది. వర్షం ప్రభావం నేపథ్యంలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదేశించారు. ఇకపోతే వర్షం కారణంగా తిరుగిరులు సరికొత్త శోభ సంతరించుకున్నాయి. శేషాచలం అటవీ ప్రాంతంలోని జలపాతాలు కనువిందు చేస్తున్నాయి. ఎగువన కురిసిన భారీ వర్షాలతో ఒకటో కనుమరహదారిలో ఉన్న మాల్వాడి గుండం జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. అలిపిరి శ్రీవారి పాదాల చెంత ఉన్న కపిలతీర్థం జలపాతం భక్తులకు కనువిందు చేస్తోంది. ఏడుకొండల్లో పరచుకొన్న పచ్చదనం.. ఎత్తైన ప్రాంతం నుంచి దూకుతున్న జలపాతాలు భక్తులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తున్నాయి. కపిలతీర్థం

వద్ద జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో పుష్కరణిలో భక్తులను స్నానానికి అనుమతించడం లేదు. అయితే జలపాతాలను వీక్షించేందుకు భక్తులు ఉత్సాహం చూపారు.

## అమెజాన్‌లో భారీగా ఉద్యోగాల కోత

వాషింగ్టన్: 2033నాటికి అమెజాన్ ఐదులక్షల మంది ఉద్యోగులను రోబోలతో భర్తీ చేయనుంది. అంతర్గత పత్రాలు, సమీక్షించిన ఇంటర్వ్యూలను ఉదహరిస్తూ జాతీయ మీడియా మంగళవారం ఈ అంశంపై ఒక నివేదికను ప్రచురించింది. 2027 నాటికి యాంత్రీకరణ 1,60,000 అదనపు ఉద్యోగాలను నివారించగలదని సంస్థ విశ్వసిస్తోందని పేర్కొంది. దీంతో అమెజాన్ ఉద్యోగుల నియామకాల వేగాన్ని తగ్గించనుందని నివేదిక తెలిపింది. అమెజాన్ రోబోటిక్స్ బృందం కంపెనీ మొత్తం కార్యకలాపాల్లో 75శాతం యాంత్రీకరణను పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఈ చర్య ఇప్పటి నుండి 2027 వరకు సంస్థ 12.6 బిలియన్ డాలర్లు (సుమారు 1105 కోట్లు ) ఆదా చేసేందుకు అనుమతిస్తుంది. వినియోగదారులకు అందించే ఒక్కో వస్తువుపై 30 సెంట్లు ఆదా చేయగలదని పేర్కొంది.

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

హైదరాబాద్: తెలంగాణ మంత్రి వర్గంసీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు.. ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ఏ పథకం అమలు చేస్తారన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే రాష్ట్ర మంత్రి వర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుదనేది ఆసక్తిగా మారింది.

## అత్యాచారలకు పాల్పడితే కఠిన శిక్షలు

అమరావతి: అత్యాచార ఘటనలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని కాకినాడ జిల్లా తుని గురుకుల పాఠశాలలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం ఘటనపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. తుని రూరల్ గురుకుల పాఠశాల విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు తెలుసుకొని షాక్‌కు గురయ్యానని తెలిపారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినిలకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. తుని గురుకుల పాఠశాల విద్యార్థినిపై నారాయణ అనే వ్యక్తి అత్యాచారానికి యత్నించడం తీవ్ర కలకలం రేపింది. స్కూల్ నుంచి బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన కామాంధుడు.. ఓ నిర్మానుష్య ప్రాంతంలో మైనర్‌పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి నిలదీయగా నిందితుడు పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు నారాయణను అదుపులోకి తీసుకున్నారు. తుని ఘటనపై పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు స్పందిస్తూ.. నారాయణరావుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కిడ్నాప్, అత్యాచారం కిందకు వచ్చే వివిధ కఠిన సెక్షన్లు నమోదు చేశామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేశామని.. సాయంత్రానికి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఏ పార్టీలకు సంబంధం లేదని.. సోషల్ మీడియాలో పార్టీల మధ్య గొడవలు సృష్టించేందుకు వీడియోలు వైరల్ చేస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.

# తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించు కోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు

అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని



రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.

# రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

హైదరాబాద్: గోషామహల్ వద్ద చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

పనుల వేగవంతానికి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వందేళ్ల



అవసరాలకు తగిన సదుపాయాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి ఉండాలని.. ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక

సదుపాయాలు కల్పించాలని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ సమీక్ష చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఆసుపత్రుల పనుల పర్యవేక్షణకు అధికారుల నియామకం జరిగిందన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్, భద్రతా ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాసరాజు, శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ ఇలంబర్తి, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

హైదరాబాద్: తెలంగాణ మంత్రి వర్గంసీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## గాలి మాటలతో ఎంతకాలం మోసం

హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన అన్నారు. గాలి మాటలతో ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని హరీష్ రావు పేర్కొన్నారు. చిన్న ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం సర్కార్‌కు ఎందుకు సాధ్యం కాకపోతుందో విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్లు వేతనాల కోసం నెలలుగా ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని హరీష్ రావు తెలిపారు. ఈ పరిస్థితి ద్వారా ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులు మానసికంగా హానికరంగా ఎదురవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్నదని ఆయన విమర్శించారు. 'కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం నిలిపివేయబడింది. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా, అమలు గాలికి వదిలివేశారు. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా?' అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో గాలి మాటలకు గురి చేస్తే ఉద్యోగులను మోసం చేయడం అనైతికమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు కూడా తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి ఆహ్వానించారు. ఈ పరిస్థితి ద్వారా సర్కార్ సొంత మాటల మాయాజాలంలో మిగిలిపోకుండా, ఉద్యోగుల హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

# సకాలంలో మేడారం మహాజాతర ఏర్పాట్లు

హైదరాబాద్ మేడారం మహాజాతర ఏర్పాట్లపై సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకి గిరిజన సంక్షేమ శాఖ రూ. 150.00 కోట్లు మంజూరు చేయగా అందులో రూ. 90.00 కోట్లు సివిల్ వర్క్స్ కు, రూ. 60.00 నాన్ సివిల్ వర్క్స్ కు ఉద్దేశించారు. ఈ సమావేశంలో సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ఎ÷-లాన్ మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సబ్యసాచి ఘోష్ ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ గారితో కలిసి మాట్లాడుతూ మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం 8 జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. జోన్?3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించబడింది. జాతర సమయంలో 10 నుండి 12 వేలమంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి జోన్‌కు ఒక జోనల్ ఆఫీసర్ను నియమించనున్నారు.24 శాశ్వత టవర్స్, 20 సెల్-ఆన్-వీల్స్, 350 వై-ఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.కోర్ రూట్లు మరియు పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ ప్రదేశాలు (1050 ఎకరాలు) గుర్తించబడి, దాదాపు 4.5 నుండి 6 లక్షల వాహనాలు నిలిపే సదుపాయం కల్పించబడుతుంది. ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో కచ్చా నుండి డబుల్ లేన్ రూపంలో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో భాగంగా వైల్డ్‌లైఫ్ శాంక్చువరీలోని రహదారులు కూడా చేర్చబడ్డాయి. ఆర్ / బీ శాఖ ద్వారా 42 కోట్లతో ఆలయం చుట్టూ



రహదారులు, మరియు 92 కోట్లతో ప్రధాన రహదారులు నిర్మించబడుతున్నాయి. జాతర సమయానికి ముందు, మధ్య మరియు తరువాత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక జాతర సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు.

జంపన్న వాగు వద్ద తాత్కాలిక రహదారి కూలిపోయిన కారణంగా మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయి. 517 బోరుపాయింట్లు/నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగుతున్నాయి. స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగిస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు.9,111 విద్యుత్ స్తంభాలు, 259 ట్రాన్స్ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్ శాఖ చేపట్టింది. జాతర ప్రాంతమంతా ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రకాశ ఏర్పాట్లు (ఇల్యూమినేషన్) చేయనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క?సారలమ్మ జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని శ్రీ సబ్యసాచి ఘోష్ ఆదేశించారు. మావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ శ్రీ మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ములుగు ఎస్పీ, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కూటమి వచ్చాక పెట్టుబడుల వెల్లువ

అమరావతి: కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రానికి రూ.7.65 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా 7.28 లక్షల ఉద్యోగాలను కల్పించినట్లు తెలిపారు. అమరావతిలో మంత్రి మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాల్లో 50 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మరిన్ని ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అర్బన్ ప్రాంతాల్లో వచ్చే నెల 5 వరకు అర్హుల ఎంపిక ప్రక్రియ కోసం సర్వే చేపడుతున్నాం. పట్టణాల్లో ఇళ్లు లేని పేదలు వచ్చేనెల 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. 'ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని సర్వేలో తేలింది. ఇప్రభుత్వంలో ఎక్కడైనా, ఏదైనా తప్పు జరిగినప్పుడు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనడంలో తప్పులేదు. కొన్ని పత్రికలు కావాలనే తప్పుడు రాతలు రాస్తున్నాయి. ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో పీపీపీ విధానం అమలుపై వైకాపా నిరసనలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మంత్రి పార్థసారథి అన్నారు.

## 23 నుంచి కేంద్ర ప్రభారీ అధికారి పర్యటన

విజయవాడ:జిల్లాలోని ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద ఉన్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో పర్యటించి.. లక్ష్యాల సాధనలో పురోగతిని స్వయంగా తెలుసుకునేందుకు కేంద్ర ప్రభారీ అధికారి / నేషనల్ వాటర్ మిషన్ డైరెక్టర్ నేలపట్ల అశోక్‌బాబు ఈ నెల 23వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. నెల 23వ తేదీన పెనుగంచిప్రోలు మండలంలో పెనుగంచిప్రోలుతో పాటు ముండ్లపాడు గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పర్యటించనుండగా.. 24వ తేదీన ఇబ్రహీంపట్నం మండలంలో ఇబ్రహీంపట్నంతో పాటు కాచవరం,

కేతనకొండ, కొండపల్లి, జూపూడి, గుంటుపల్లి గ్రామాల్లో రోజంతా క్షేత్రస్థాయిలో పర్యటిస్తారు. ఈ నెల 25న జిల్లా కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌లు, అంగన్వాడీ కేంద్రాలు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు (ఎస్‌డబ్ల్యూపీసీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే), ఉన్నత పాఠశాలలను సందర్శిస్తారు. అదేవిధంగా మండలస్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహిస్తారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# నంద్యాల జిల్లా స్థాయి ఓపెన్ చదరంగ పోటీలు

**నవంబర్ రెండవ తేదీ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో**

**. నంద్యాల జిల్లా చెస్ సంఘం,నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్,ఎన్.ఆర్.జి.చెస్ అకాడమీ సంయుక్త నిర్వహణలో నవంబర్ రెండవ తేదీ ఆదివారం స్థానిక టేక్కె లో ఉన్న ఈ.ఎస్.సి .ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో జింకా డ్రాయింగ్ హాల్ నందు నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ఓపెన్ క్యాటగిరిలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో వివిధ వయస్సు కేటగిరీలలో పన్నెండు వేల రూపాయల నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేయడం జరుగుతుందని జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి. రవి కృష్ణ,టోర్నమెంట్ డైరెక్టర్, పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్. శైలేంద్ర కుమార్,ఎన్ ఆర్ జి చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్, నంద్యాల జిల్లా సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ పర్యవేక్షకులు వెంకట్రావు లు తెలిపారు. ఈనెల 30వ తేదీ లోపు ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర వివరాలు నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఫోన్ నెంబర్ 9010451585 లో తెలుసుకోవచ్చు. అని తెలిపారుజిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ వివరాలు తెలియజేస్తున్న అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, రామ సుబ్బారెడ్డి.

## కొత్తపల్లి మండలంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం కొత్తపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబాయి హై స్కూల్ నందు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికొట్కూరు సిడిపిఓ మంగవల్లి గారు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల సంరక్షణ చట్టాల గురించి, లింగ సమానత్వం, సైబర్ నేరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాల గురించి, అవగాహన మరియు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది, మండలంలోని వివిధ హై స్కూల్ లలో నిర్వహించిన కాంపిటీషన్ ఎగ్జామ్ లలో గెలుపొందిన వారికి ప్రతమా మరియు ద్వితీయ బహుమతులు బహుకరించడమైనదిఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్లు, నాగేశ్వరమ్మ, మరియు కుమారి గారు, మరియు కస్తూరిబాయి ప్రిన్సిపాల్, మరియు స్కూల్ టీచర్లు, రవణమ్మ, నీరజ, రమాదేవిఅంగన్వాడీ టీచర్లు, కిశోర బాలికలు పాల్గొనడం జరిగింది

## పిడుగుపాటు బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం

**పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్**

**పొన్నూరు, ఉదయం న్యూస్, అక్టోబర్ 22 :**



పొన్నూరు పట్టణంలోని 23, వార్డుకు చెందిన వలపర్ల కమలఏమరియమ్మ,, నీలా మాణిక్యం, మరియు 27 వార్డుకు చెందిన షేక్ ముజాహిత, కూలిపనులు చేసుకుంటూ ఇటికంపాడు రోడ్డు లోని పోలేరమ్మ తల్లి గుడివద్ద గల బాడువ డొంకలో పంట పొలంలో కలుపు తీస్తూ వుండగా, అకస్మాత్తుగా పిడుగు పడి వలపర్ల కమలఏమరియమ్మ, షేక్ ముజాహిత ఇరువురు మృతిచెందటం జరిగింది,నీలా మాణిక్యం గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ వెంటనే సబ్ కలెక్టర్ మరియు ఆర్డిఓ తో మాట్లాడి పిడుగు పాటుకు గురై చనిపోయిన మరియు గాయపడిన వారి కుటుంబాలకు తక్షణ సహాయక చర్యలు అందించవలసిందిగా కోరారు. అలాగే పొన్నూరు మండల తహాశీల్దార్ కి , పట్టణ సి ఐ, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కి, సంబంధిత అధికారులకు ఫార్మాలిటీస్ అన్ని పూర్తి చేసి మృతుల కుటుంబాలకు మృతదేహాలను వెను వెంటనే అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తామని, వారి కుటుంబాలకు అండగా వుంటామని హామీ ఇస్తూ మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పాములపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో అట్టహాసంగా ప్రారంభమైన ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఈరోజు పాములపాడులోని, జిల్లా పరిషత్ హైస్కూల్ ఆటల మైదానంలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు అత్యంత ఆహ్లాదకరంగా, ఉత్సాహభరితంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి–ఎన్.చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి– బాలాజీ నాయక్ లు హాజరై, క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారుకార్యక్రమానికి సభాధ్యక్షులుగా జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్‌మాస్టర్– శ్రీధర్ రెడ్డి, వ్యవహరించగా, మండల కోఆర్డినేటర్ %ఙ% పిడి–రాజశేఖర్ క్రీడాకారులను సమన్వయపరిచారు. ఈ సందర్భంగా ఎంపీడీవో–ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ "విద్యతో పాటు క్రీడలు కూడా జీవితంలో ఎంతో అవసరం. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అనేక అవకాశాలు కల్పిస్తోంది. 'స్పోర్ట్స్ కోట కింద ' ఉద్యోగాలు వస్తున్నాయి. అలాగే మెగా డీఎస్సీ వంటి నియామకాలలో కూడా క్రీడాకారులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. మీరు బాగా ఆడి మండలానికి మంచి పేరు తెచ్చి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## రాయలసీమ జిల్లాలలో మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



రాయలసీమ జిల్లాల్లో మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చనాయుడు కి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, తీవ్ర ఇబ్బందులపై అచ్చనాయుడు కు మెయిల్ ద్వారా బొజ్జా లేఖను పంపారు.

ఈ సందర్భంగా నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జ విలేకరులతో మాట్లాడుతూ. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాయలసీమ ప్రాంతంలోని అనేక మండలాల్లో రైతులు విస్తారంగా మొక్కజొన్నను సాగు చేశారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంట దిగుబడి సగానికి తగ్గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని లేఖలో పేర్కొన్నారు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాలుకు రూ. 2400 కనీస మద్దతు ధర ఎంఎస్పి ప్రకటించినప్పటికీ, మార్కెట్‌లో రైతులకు కేవలం రూ. 1500 నుండి రూ. 1800 కంటే ఎక్కువ ధర లభించడం లేదని బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పంట పండించిన రైతులు ఈ పరిస్థితుల్లో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఇది వారి ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తుందని ఆయన లేఖలో పేర్కొన్నారు.

రైతాంగం చేసిన కృషికి న్యాయం జరుగాలంటే ప్రభుత్వం తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి మండల స్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కనీస మద్దతు ధరకు మొక్కజొన్నలను సేకరించే చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలి అని డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఆలస్యం జరిగితే, రైతులు నిల్వ సదుపాయాలు లేక, నష్టం భయంతో తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందనీ, తద్వారా రైతాంగం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ కింజరపు అచ్చంనాయుడు గారు వెంటనే చర్యలు తీసుకొని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీస మద్దతు ధరను అమలు చేయాలని దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కొత్తూరు సుబ్బరాయునిలో కార్తీక మాసం మొదటి రోజున ప్రత్యేక పూజలు..!

**బ్రహ్మముహూర్తంలో స్వామివారికి మహా రుద్రాభిషేకం మరియు అఖండ దీపారాధన కార్యక్రమం.**

**ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**





పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో బుధవారం రోజున కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి గందం అభిషేక పూజలు, మహా రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి గుడిలో అఖండ దీపారాధన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు టీడీపీ నాయకులు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు.లిఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ మాట్లాడుతూ పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం. ప్రతి సంవత్సరం దీపావళి ముగిసిన మరుసటి రోజు కార్తీక మాసం ప్రారంభమవుతుంది. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే ఈ కార్తీక మాసంలో భక్తులంతా శివనామస్మరణలో మునిగితేలుతారు. మిగతా మాసాలతో పోలిస్తే ఈ కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది, విశిష్టమైనదని స్కంద పురాణంలో పేర్కొన్నారు. పురాణాల కాలం నుంచి కార్తీక మాసం ఒక విశిష్టతను సంతరించుకుంది. ఈ నెలలో పరమేశ్వరుడిని విశేషమైన భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు. ఈ మాసమంతా పూజలు, వ్రతాలు, ఉపవాసాలు, వనభోజనాలు ఇలా భక్తిపారవశ్యంతో మునిగిపోతుంది.లిన

కార్తీక నమో మాసః
న దేవం కేశవాత్పరం
నచవేద సమం శాస్త్రం
న తీర్థం గంగాయాస్థమమ్ ఎఎ

"అంటే కార్తీక మాసానికి సమానమైన మాసం లేదు. శ్రీ మహావిష్ణువుకు
సమానమైన దేవుడు లేదు. వేదముతో సమానమైన శాస్త్రం లేదు. గంగతో సమానమైన తీర్థం లేదు అని అర్థం." ఈ కార్తీక మాసంలో పవిత్ర నదిలో లేదా పవిత్ర జలంతో బ్రహ్మ ముహూర్తంలో స్నానం చేయడం ఎంతో విశిష్టత కలిగి ఉంటుంది. కార్తీక మాసంలో బిల్వ పత్రాలతో శివుడిని పూజించడం వల్ల భక్తులకు ఆ సదాశివుడు ప్రసన్నుడై కొంగు బంగారంలా సకల సౌఖ్యాలు కలిగిస్తాడని విశ్వసిస్తారు.

## పేద ప్రజలకు అందుబాటులోకి ఆరోగ్యశ్రీ వైద్య సేవలను పునరుద్ధరించాలి :-

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




నెట్వర్క్ హాస్పిటల్ లకు పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలి:సిపిఎంలిపేద ప్రజలకు అందించాల్సిన వైద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు సిపిఎం నాయకుల హెచ్చరిక.

రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 10 నుండి ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలు నిలిచిపోవడం వలన పేద ప్రజలు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులతో తిరిగి వెనక్కి వెళ్లాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ కే మహమ్మద్ గౌస్ లు సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడడం జరిగింది.లి

అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు, కే మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 10 నుండి నెట్వర్క్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోవడం జరిగిందని ఎందుకంటే ప్రభుత్వం నెట్వర్క్ ఆసుపత్రులకు దాదాపుగా 2500 కోట్లకు పైగా పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం, నంద్యాల జిల్లాలో దాదాపుగా 150 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వల్ల ఆర్థోపెడిక్, గుండె జబ్బులకు సంబంధించిన ప్రజలు ఆసుపత్రులకు వెళ్లి ఆరోగ్యశ్రీ నిలుపుదల కావడంతో డబ్బులు కట్టలేక, ఉన్న ఇబ్బందులతో ఏమి చేయలేక ఇంటికి వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బకాయిలను ఆసుపత్రులకు వెంటనే చెల్లించి ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ ని అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేయాలని డాక్టర్లంతా నెట్వర్క్ ఆసుపత్రులలో పేద ప్రజల కోసం అత్యధిక పరికరాలతో ప్రజలకు సేవ చేస్తున్నామని మా పెండింగ్ 80 లక్షల నుండి 20 కోట్ల వరకు ఉన్న బకాయిలను చెల్లించాలని కోరితే కేవలం మూడు లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని ఇది మాకు ఏమాత్రం సరిపోదని ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలు నిలిపివేస్తున్నామని వైద్యులంతా ప్రభుత్వానికి తెలిపిన ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం అంటే ప్రజలకు వైద్యం అందించే బాధ్యత నుండి ప్రభుత్వం తప్పకుండా ఈ నిర్లక్ష్యానికి పేద ప్రజలు బలి కావాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడం ద్వారా పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా వైద్య కళాశాలలో సీట్లు ఉన్నాయని, కూటమి నాయకులు చెబుతున్నదొకటి ఆచరణలో ప్రైవేటు, పెట్టుబడిదారులు లాభాల కోసమే అర్జిస్తారు తప్ప పేద ప్రజల కోసం సేవ చేసేందుకు ముందుకు రారని ఇది తెలిసినా కూడా ప్రజలను ఇంకా తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతుండడం సిగ్గుచేటని అన్నారు. వైద్య కళాశాలలో పూర్తవ్వాలంటే కేవలం 5000 కోట్లు కేటాయిస్తే సరిపోతుందని, ఆరోగ్యశ్రీ వైద్య సేవలు కొనసాగించాలంటే 2500 కోట్లు నెట్వర్క్ ఆసుపత్రులకు చెల్లిస్తే సరిపోతుందని, కానీ ఇవేమీ పట్టించుకోకుండా విశాఖపట్నంలో ఏర్పాటు చేసే డేటా సెంటర్కు 22వేల కోట్లకు పైగా రుణాలు అందజేసేందుకు మాఫీ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడింది అంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి మిత్రుడైన అదాని సేవలో రాష్ట్ర ప్రభుత్వం తరిస్తుంది తప్ప పేద ప్రజల కోసం కూటమి ప్రభుత్వం లేదని కనీసం విద్యా వైద్యాన్ని అందించలేని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందంటే పేద ప్రజలు ఇలాంటి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు సిగ్గు పడుతున్నారని, ప్రజలందరూ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా ప్రభుత్వానికి ఏ రకంగా బుద్ధి చెప్పాలినా అని వెయిట్ చేస్తున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వం విద్యా, వైద్య సేవలను ప్రజలకు మరింత విస్తరించేలా ప్రభుత్వం విధానాలను చేపట్టాలని, లేకుంటే ప్రభుత్వానికి రాబోయే కాలంలో పుట్టగతులు లేకుండా ప్రజలే చేసేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారులి

## మీ డబ్బు %-% మీ హక్కు" పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**



"మీ డబ్బు %-% మీ హక్కు" అనే నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలలపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో "మీ డబ్బు %-% మీ హక్కు" అనే గోడ పత్రికను విడుదల చేశారు. యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. నరసింహారావు, ఎల్డీఎం రవీంద్ర కుమార్, యూనియన్ బ్యాంక్ నూనెపల్లె బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జున, డిఇఓ, కేజీబీవీ ప్రిన్సిపల్ తదితరులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించబడుతోందన్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు మరియు ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారని, అయితే కొన్ని సందర్భాల్లో ఈ ఆస్తులు పరిపక్వతకు వచ్చిన తర్వాత లబ్ధిదారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు, లేదా నామినీ వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు సాధ్యమైనంత వరకు లబ్ధిదారులు లేదా వారి చట్టపరమైన వారసులను సంప్రదించి ప్రయోజనాలు అందించడానికి కృషి చేస్తున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో అది సాధ్యం కావడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కారణంగా పెద్ద మొత్తంలో నిధులు బ్యాంకులు, బీమా సంస్థలు మరియు ఇతర ఆర్థిక సంస్థల్లో క్లెయిమ్ చేయని రూపంలో నిల్వగా మిగిలిపోతున్నాయని తెలిపారు.లి

ఈ నేపథ్యంలో, భారత ప్రభుత్వం సమన్వయంతో ఐదు ప్రధాన ఆర్థిక సంస్థలు ు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బిఐ, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఎస్సీబీఐ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిఆర్డిఏఐపెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ మరియు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ కలిసి మూడు నెలల ప్రచారాన్ని ప్రారంభించాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రచారం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని నిధులను గుర్తించి, సరైన పత్రాలతో సులభంగా క్లెయిమ్ చేసుకోవడానికి వీలు కల్పించబడుతుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం కూడా ఈ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేయబడిందని వివరించారు. "తమ ఆర్థిక హక్కులను వినియోగించుకోండి. క్లెయిమ్ చేయని నిధులను ఇప్పుడే క్లెయిమ్ చేసుకొని, మరచిపోయిన ఆర్థిక ఆస్తులను కొత్త అవకాశాలుగా మార్చుకోండి."

ఉదయం న్యూస్
ఎడిటర్: పి. శేఖర్ యం

# ఎస్సీల పైన జరుగుతున్న దాడులను నియంత్రించాలని అధికారులను కోరుతున్న ఎస్సీ ప్రజాసంఘాల నేతలు.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేటు భవనంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ ఎస్సీల ఇళ్ల స్థలాలు భూములు ఆక్రమించుకొనుచున్న అగ్రవర్ణ నాయకులపై పోలీసులు రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అగ్రవర్ణ నాయకులు దళితులపై దాడులు చేస్తున్నారని తెలిపారు అలాగే ఈనెల 13వ తేదీన బద్వేల్ మండలం చెన్నంపల్లె గ్రామ పొలం సర్వే నంబర్ 1779. ప్లాట్ నెంబర్ 47.48.లో బద్వేల్ మండలం గొడుగునూరు గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి జ్యోతి రెడ్డి అనే మహిళ దౌర్జన్యంగా ఇంటి నిర్మాణం చేస్తుండగా బద్వేల్ పట్టణంలోని సలోమి నిరశ్రాయుల ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న దేవ సుధా అనే మహిళ ఆ స్థలాల దగ్గరికి వెళ్లి ఈ స్థలాలు మా తమ్మునివి నీవు ఈ స్థలములో ఎలా ఇంటి నిర్మాణం చేపడతావు అని అడగగా ఆమెపై పెద్దిరెడ్డి జ్యోతి రెడ్డి చెప్పుతో దాడి చేసి గాయపరిచింది వెంటనే దేవ సుధా గారు బద్వేల్ పట్టణ పోలీసులును ఆశ్రయించగా వారు ఆమెకు న్యాయం చేస్తామని చెప్పి 18వ తేదీ వరకు ఎలాంటి న్యాయం చేయకుండా ఉండడంతో దేవసుధా బద్వేల్ రెవిన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు నారాయణ ఆశ్రయించగా ఆయన వెంటనే స్పందించి 18వ తేదీన బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి సీఐ. %బా% లింగప్పతో మాట్లాడి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించాడు కానీ ఇప్పటివరకు పెద్దిరెడ్డి జ్యోతి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు అందువల్ల ప్రజా సంఘాల నాయకులుతో కలిసి ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనది ఈ ఈ ప్రెస్ మీట్ లో నారాయణ తో పాటు ప్రజా సంఘాల నాయకులు సీనియర్ దళిత నాయకుడు బత్తలకూరి కేశవయ్య. బి కోడూరు నారాయణ. ఓ ఎస్ వి ప్రసాద్. కెవిపిఎస్ జిల్లా నాయకుడు బండి జకరయ్య తదితర దళిత నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా పోలీస్ సిబ్బంది మరియు రెవిన్యూ సిబ్బంది కలిసి పెద్దిరెడ్డి జ్యోతి రెడ్డి ఆగడాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు లేనిపక్షంలో దళిత మహిళ దేవసుధాకు న్యాయం జరిగే వరకు దళిత సంఘాల నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామన్నారు.

# అతివృష్టి కారణంగా దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి..

## నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలి..

## దేవనకొండలో వామపక్ష, ప్రజాసంఘాల సమావేశంలో నాయకుల డిమాండ్..

**ఉదయం న్యూస్ :దేవనకొండ అక్టోబర్ 22**



అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు ఎమ్. వీరన్న లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు సమావేశం సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఉల్లి, పత్తి, కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దాదాపు ఒక ఎకరాకు 60వేల నుండి 90 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు. మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా శు క్రవారం నాడు మండలంలోని అన్ని సచివాలయ కార్యదర్శులకు రైతులతో కలిసి వినతి పత్రాలు అందించాలని, అలాగే సోమవారం నాడు అన్ని రాజకీయ పార్టీలకతీతంగా రైతులతో కలిసి భారీ ర్యాలీ అనంతరం వ్యవసాయ కార్యాలయం మరియు తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. కావున రైతుల కోసం జరిగే ఈ ఆందోళన కార్యక్రమాలలో అధిక సంఖ్యలో రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు వై.శేఖర్, రఫీద్, కె.భాస్కర్, గిడ్డయ్య,బాషా తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలంలో వి . ఏ.ఎల్..ఆగ్రోటెక్ సంస్థ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమం

**ఉదయం న్యూస్ అహోబిలం**



ఆళ్లగడ్డ మండలం లోని అహోబిలం గ్రామంలో బుధవారం వి ఏ ఎల్ ఆగ్రోటెక్ సంస్థ ఆధ్వర్యంలో భూసార సంరక్షణ, పంట మార్పిడి విధానాలపై ప్రత్యేక రైతు సదస్సును నిర్వహించారు. వినూత్న మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులు భూసార పరిరక్షణ కోసం పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఒకే పంట కాకుండా మార్చి, మార్చి పంటలు వేయడం ద్వారా భూసార సంరక్షణ, అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. పంటల సాగులో రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనక ఎరువులు వాడడం వలన క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం
తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఎల్. ఆగ్రోటెక్ కంపెనీ సీనియర్ ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, సేల్స్ ఆఫీసర్ రాజేష్, అభివృద్ధి అధికారి చిన్న ఓబయ్య, ఎం.డి ఈ. ఓబయ్య, క్షేత్ర అధికారులు శంకర్ నాయక్ , వెంగన్న గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# డా. పి.సి. రాయులు ఆధ్వర్యంలో ఘనంగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా 61వ జన్మదిన వేడుకలు

**తిరుపతి జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్**




కేంద్ర హెూం శాఖ, కేంద్ర కో-ఆపరేషన్ శాఖ మంత్రి అమిత్ షా 61వ జన్మదిన వేడుకలు ఈరోజు స్థానిక గాంధీ రోడ్‌లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి.
కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డా. పి.సి. రాయులు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ లీగల్ అడ్వైజర్ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
సందేశం, సేవా కార్యక్రమం
ముందుగా, అజయ్ కుమార్ మరియు ట్రస్ట్ చైర్మన్ సమక్షంలో కేక్ కట్ చేసి, స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఆ తరువాత, 1000 మంది స్థానిక పేద ప్రజలకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథి అజయ్ కుమార్ మాట్లాడుతూ, అమిత్ షా రాజకీయ ప్రస్థానం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=బా%) ద్వారా ప్రారంభమైందని, ఆయన అతి చిన్న వయసులోనే కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా సేవలందించారని గుర్తుచేశారు. 2014లో కేంద్ర కో-ఆపరేటివ్ శాఖ మంత్రిగా, 2019 నుంచి కేంద్ర హెూం శాఖ మంత్రిగా దేశానికి విశేష సేవలు అందిస్తూ, దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. అమిత్ షా జన్మదిన వేడుకల్లో పాల్గొని పేద ప్రజలకు అన్నదానం చేయడం పట్ల తాను సంతోషం వ్యక్తం చేశారు.
ప్రగతికి అండగా అమిత్ షా
కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డా. పి.సి. రాయులు మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దేశ ప్రగతికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలోని అనేక సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ, ప్రభుత్వానికి అండదండగా నిలబడుతూ, దేశ ప్రజల కోసం నిరంతర సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అమిత్ షా 61వ జన్మదిన వేడుకలు కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతిలో జరుపుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.గత 20 సంవత్సరాలుగా తమ ట్రస్ట్ పేద, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తోందని, ఈరోజు 1000 మంది పేద ప్రజలకు అన్నదాన వితరణ చేయడం సంతృప్తికరంగా ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బండి మధుసూదన రెడ్డి, కార్యాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయండి

పల్నాడు జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ఎం. నాగేశ్వరరావు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, అక్టోబర్ 22 :**




రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుండి హిందూపురం వరకు నిర్వహిస్తున్న బస్సు యాత్రలో వేలాదిగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ఎం నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో బస్సు యాత్రకు సంబంధించిన గోడ ప్రతులను ఏఐఎస్ఎఫ్ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు విద్యార్థులకు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవటం లేదని అన్నారు. పి పి పి పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నారని, యూనివర్సిటీలను పట్టించుకోవటం లేదని, విద్యార్థుల హక్కులను హరించే జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో జూనియర్ కాలేజీ తోపాటు పాలిటెక్నిక్, డిగ్రీ చేయాలని, సంక్షేమ హాస్టల్ లో వసతులు మెరుగుపరచాలని, విద్యార్థులకు ఫీజు, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రలు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మధు, హర్ష, శ్రీనివాసరావు, హేమంత్ కుమార్, సమీర్ భాష, జాన్ పాల్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా జన్మదిన అనాథ పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసిన గురు రాజారావు దేశాయ్

**నందవరం (ఉదయం న్యూస్)**

ఎమ్మిగనూరు నియోజకవర్గం పూలే అంబేద్కర్ అనాథ ఆశ్రమం నందు అమిత్ షా జన్మదినం సందర్భంగా అనాథ పిల్లలకు పండ్లు, పుస్తకాల పంపిణీ చేసిన దేశాయ్ నెట్వర్క్ అదినేత, ఆత్మ నిర్భార్ భారత్ సంకల్ప్ ఎమ్మిగనూరు మరియు మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ గురు రాజ్ దేశాయ్
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అగ్రనేత, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా జన్మదిన వేడుకలను ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, పట్టణంలోని పూలే అంబేద్కర్ అనాథాశ్రమంలో ఉన్న పిల్లలకు పుస్తకాలు, పెన్నులు మరియు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన గురు రాజ్ దేశాయ్ మాట్లాడుతూ... అమిత్ షా 1964, అక్టోబర్ 22న జన్మించారని, ఆయన బీజేపీకి విశ్వసనీయ నాయకుడిగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆంతరంగికుడిగా పనిచేస్తున్నారని కొనియాడారు.పార్టీకి,ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను గుర్తించి, వారికి ఉజ్వల భవిష్యత్తునిచ్చే ఒక మహత్తరమైన ఆయుధంలా అమిత్ షా ఉన్నారని ప్రశంసించారు.గతంలో ఆయన జాతీయ మాజీ అధ్యక్షులుగా కూడా పనిచేసి,ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు.
ప్రస్తుతం దేశానికి కీలకమైన హెూం శాఖ మంత్రిగా సేవలందిస్తున్న అమిత్ షా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,దేశానికి మరియు భారతీయ జనతా పార్టీకి మరిన్ని సేవలు అందించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా అనాథాశ్రమ విద్యార్థులకు అవసరమైన ఇతర సామగ్రిని కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర చరణ్, ఎమ్మిగనూరు మండలం ప్రధాన కార్యదర్శి కురువ బడే సాబ్, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు పద్మావతి, 29వ వార్డు ఇంచార్జ్ గాజుల సురేంద్ర, ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కల్లెల శివ, నందవరం మండలం ఆదిఆంధ్ర స్కూల్ చైర్మన్ శివ, మైనార్టీ నాయకులు సుభాన్ బాషా, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



తొగుట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. అందరూ సమయానికి వస్తున్నారా ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సరిపడినన్ని మందులు, ల్యాబ్ లో పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఆయుష్ కేంద్రంలో యునాని వైద్యం సేవలు పిఎచ్ సి పరిధిలోని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని యునాని వైద్యురాలిని ఆదేశించారు. మధ్య వయస్సు, వృద్ధులకు యునాని వైద్యం చాలా శ్రేష్టమైనదని తెలిపారు. కలెక్టర్ తనకి కాలి మడమ నొప్పి వస్తుందని యునాని వైద్యురాలికి తెలపగా హబ్బే జోగ్రజ్ గోగుల్ మాత్రలు రోజు రెండు చొప్పున ఉదయం సాయంత్రం కొంచెం వేడి నీటితో వేసుకుంటే తగ్గుతుందని యునాని వైద్యురాలు కలెక్టర్ కి తెలిపారు.

# బెలుము గుహల వద్ద రెండు లారీలు డి డ్రైవర్ కు తీవ్ర గాయాలు...

**కొలిమిగుండ్ల అక్టోబర్ 22 (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని బెలుము గుహల వద్ద బుధవారం నాడు రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ రాజేశ్వర్ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాద వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. లారీ డ్రైవర్ మద్యం సేవించి వేగంగా రావడం వల్ల ఈ రోడ్డు ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, అక్టోబర్ 22 :**



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని మరియు ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు బాసటగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 51 (51చెక్కుల) మంది లబ్ధిదారులకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రూ.42,34,920/- (నలభై రెండు లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై రూపాయలు) రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఇప్పటి వరకు 360 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా రూ. 3,80,31,487/-(మూడు కోట్ల యనబై లక్షల ముప్పై ఒక్క వేయి నాలుగు వందల యనబై ఏడు) రూపాయలు చెక్కుల రూపంలో యరపతినేని శ్రీనివాసరావు అందజేశారు.

# నేడు శ్రీ కోదండరామ పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లె గ్రామ సరిహద్దులలో వెలసిన బోడకొండ శ్రీ తిమ్మప్ప స్వామి,శ్రీ పకీరప్ప స్వామి పుణ్యక్షేత్రం నందు 50 లక్షల పైగా నిధులతో దాత శింగంశెట్టి గురునాథ్ నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ఈనెల 23వ తేదీ,గురువారం రోజున ప్రారంభిస్తున్నట్లు శింగంశెట్టి గురునాథ్, అప్పా ప్రభాకర్,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ లు తెలియజేశారు.బుధవారం రోజున వారు మాట్లాడుతూ 110 సంవత్సరాల వయసు గల హిమాలయ యోగి శ్రీశ్రీశ్రీ స్వామి సదానందగిరి మహారాజ్ స్వర్ణ హస్తములతో శ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ పిరమిడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబు హాజరవుతారని వారు తెలియజేశారు. పిరమిడ్ నందు చేసే ధ్యానం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని వారు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని వారు తెలియజేశారు. ధ్యానాన్ని అలవర్చుకోవడం ద్వారా మనుషులలో కలిగే ఆందోళన,భయం, విసుగు,దుఃఖము,నిరాశ మరియు మూఢనమ్మకాలు వంటివి తొలగిపోతాయని వారు తెలియజేశారు. బోడబండ పుణ్యక్షేత్రం నందు 23వ తేదీన జరిగే శ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిర ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.పిరమిడ్ ప్రారంభోత్సవం రోజున కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు, కూటమి ప్రభుత్వ నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దాత శింగంశెట్టి గురునాథ్, అప్పా ప్రభాకర్,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ లు తెలియజేశారు

# విజయవాడ రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయండి

కరపత్రాలు ఆవిష్కరించిన పిడియం సభ్యులు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, అక్టోబర్ 22 :**



పిడుగురాళ్ల పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం సెంటర్లో పిడిఎం ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలు ఆవిష్కరించారు.
ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో పచ్చని వ్యవసాయ భూముల్లో పరిశ్రమలు నిలుపుదల చేయాలని రాష్ట్ర సదస్సు కు సంబంధించి కరపత్రాన్ని పిడియం రాష్ట్ర కమిటీ సభ్యులు కే. శ్రీనివాసరావు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే. శ్రీనివాసరావు మాట్లాడుతూ, నెల్లూరు జిల్లా కరేడు ప్రాంతంలో పచ్చని పంట పొలాల్లో ఇండో సోలార్ విద్యుత్ ప్లాటు, శ్రీకాకుళం జిల్లా పలాస లో కార్గో ఎయిర్పోర్ట్ ల నిర్మాణం కోసం వేలాది ఎకరాలు భూములు స్వాధీనం చేసుకొని ఆ కంపెనీలకు స్వాధీనం చేయాలని ప్రభుత్వ ప్రయత్నాలు విరమించుకోవాలని, పరిశ్రమలు ప్రవేట్ వ్యక్తులు కాకుండా నేరుగా ప్రభుత్వమే, ప్రభుత్వ భూములలో చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేగాక ఈనెల 24న ఉదయం 10 గంటలకు విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగే సదస్సు జయప్రదం చేయాలని, ఈ కార్యక్రమంలో ప్రముఖ రైతు నాయకులు, రైతు స్వరాజ్య వేదిక బాధ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రారంభిస్తారని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్, పీడియం రాష్ట్ర కార్యదర్శి కే. వెంకటేష్, కార్గో ఎయిర్పోర్ట్ పోరాట కమిటీ కన్వీనర్ కొమర వాసు, పిడియం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటరావు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు అని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా పిడుగురాళ్లలో కరపత్రాలు ఆవిష్కరించిన వారిలో యు. వెంకటేష్ పిడిఎం సభ్యులు యు. వెంకటేష్ యు.నరసింహారావు, లక్ష్మీ, నరసమ్మ, జానకమ్మ, యు.రాధ అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రంగంలోకి దిగిన కేసీఆర్

నేడు ముఖ్య నేతలతో కీలక సమావేశం:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై దృష్టి సారించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.నేడు ఫామ్‌హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం: ఎన్నికల ప్రచారంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్న గులాబీ బాస్.సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ పట్టుదల.క్షేత్రస్థాయిలో కేసీఆర్ ప్రచారంపై కొనసాగుతున్న సందిగ్ధతజూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికను బీఆర్ఎస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి, ఎన్నికల వ్యూహరచనపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా రేపు తన ఫామ్‌హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో ఆయన కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో ఉపఎన్నిక ప్రచార సరళిపై చర్చించి, నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ సిట్టింగ్ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ పట్టుదలగా ఉంది. ఇప్పటికే ఆ పార్టీ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీతను ప్రకటించింది. ఆమె నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారంలో దూసుక పోతున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు 40 మంది స్టార్ క్యాంపెయినర్ల బృందం కూడా ప్రచారంలో చురుగ్గా పాల్గొంటోంది. అయితే, కేసీఆర్ స్వయంగా ప్రచారంలో పాల్గొంటారా? లేదా? అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు.మరోవైపు, ఈ ఉపఎన్నికను కాంగ్రెస్, బీజేపీలు కూడా సవాలుగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి బరిలో నిలిచి తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. మూడు ప్రధాన పార్టీలు ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుండటంతో జూబ్లీహిల్స్‌లో రాజకీయ వేడి తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీలన్నీ ముమ్మర ప్రచారం నిర్వహిస్తుండటంతో నియోజకవర్గ ప్రజలు ఎవరికి పట్టం కడతారనేది ఆసక్తికరంగా మారింది.

# వెంకటేశ్వర పల్లి "మార్కెట్ యార్డ్" లో కొనుగోలు కేంద్రం ఓపెన్ చేశారు

కానీ "మార్కెట్లో ఉన్న గడ్డిని" చదను చేయరా" పేరుకే నా ఓపెనింగ్

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్: వడ్డేపల్లి హనుమంతు**






కోడ మండలంలో వెంకటేశ్వర పల్లి మార్కెట్ యార్డులో కొద్ది రోజుల క్రితం వద్ల కొనుగోలు పేరిట ఓపెనింగ్ చేయడం జరిగింది సంతోషకరం కానీ అందులో ఉన్న గడ్డి మరియు బండలు మూసుకో పోవడం జరుగుతుంది వాటిని చదను చేయాలని రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఏ ఒక్కరు కూడా అందులో ఉన్న గడ్డిని చదును చేయడం లేదు లైటింగ్ వ్యవస్థ బాగాలేదు తర్పిన్ కవర్స్ లేవు పేరుకేనా మార్కెట్ కమిటీలో పదవులు మరియు అధికారుల వ్యవస్థ రైతుల బాగోగులు పట్టించుకోరా మార్కెట్ పాలకవర్గం ఇప్పటికైనా పట్టించుకోని అందులో దాన్యం ఆరబెట్టే రైతులకు సహకరించి అందులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుచున్నారు.

# గుంటూరు ఎస్పీ ని కలిసిన ఎమ్మెల్యే కన్నా

**గుంటూరు, ఉదయం న్యూస్, అక్టోబర్ 22 :**



గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వకుల్ జిందాల్ ని మాజీ మంత్రి, ప్రస్తుత సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో కన్నా తనయుడు గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు కూడా ఉన్నారు.

# ఉల్లి రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

**మద్దతు ధరకు ఉల్లి కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం.**

**నేటికీ జమకాని ఉల్లి పంట నష్టపరిహారం డబ్బులు.**

**వైసీపీ పత్తికొండ నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్**



: ఉల్లి రైతుల కష్టాలను కూటమి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని వైఎస్ఆర్సిపి పత్తికొండ నియోజకవర్గం అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. బుధవారం రోజున తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు అప్పులు చేసి ఉల్లి పంటను సాగు చేస్తే సరైన ధర లేక రైతులు కుదేలవుతున్నారని ఆయన తెలియజేశారు.బహిరంగ మార్కెట్లో మాత్రం ఉల్లి ధర కిలో 20 రూపాయలు పలుకుతుంటే మార్కెట్ యార్డ్ నందు కనీస మద్దతు ధరకు కూడా ప్రభుత్వం కొనడం లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉల్లి పంటను మద్దతు ధరకు కొనడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన తెలియజేశారు. ఉల్లి పంటకు కనీసం మద్దతు ధర 3000 ప్రకటించి కొనుగోలు చేస్తే రైతులకు గిట్టుబాటు అవుతుందని ఆయన తెలియజేశారు. ఉల్లి పంట సాగు చేసిన రైతులకు హెక్టారు 50,000 రూ చొప్పున ప్రభుత్వం పంట నష్ట పరిహారం ప్రకటించిన కూడా నేటికీ ఇంకా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాలేదని ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్క పంటకు మద్దతు ధరలు ప్రకటించినా ఏ పంటను మద్దతు ధరలకు కొనుగోలు చేయడం లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉల్లి,సజ్జ,టమోటా పంటలకు సరైన ధరలు లేక రైతులు పండించిన పంటను తక్కువ ధరలకు అమ్ముకొని నష్టపోతున్నారని ఆయన తెలియజేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము ఏర్పడి ఏడాదిన్నర గడచిన టమోటా ప్రాసెసింగ్ యూనిట్ పనులు ప్రారంభం కాలేదని ఆయన తెలియజేశారు.ఈ విధంగా రైతులపై పెనుబారం పడడంతో కోలుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేల్కొని రైతులను ఆదుకోవాలని వైయస్సార్సీపి పత్తికొండ నియోజకవర్గం ఐటీ వింగ్ అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు.

# స్వాతంత్ర సమరయోధుడికి పూలమాలతో ఘన నివాళి

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



దేశం కోసం ఉరికంబాన్ని అదృష్టం గా భావించిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవకారుడు అష్ ఫాక్వల్లా ఖాన్ జయంతిని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు రఫీ మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థి బృందంతో కలిసి అష్ఫాకుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాల అర్పించి అష్ ఫాక్వల్లా ఖాన్ జై భారత్ మాతాకీ జై జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తితో ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ అష్ ఫాక్వల్లా ఖాన్ ధైర్యం త్యాగం దేశభక్తి నిబద్ధత స్ఫూర్తిదాయకం మాతృభూమి సేవలో స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారితో సాయుధ పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని నమ్మి హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ సంఘంతో రాంప్రసాద్ బిస్మిల్లా తో కలిసి విప్లమాత్మక ప్రణాళికలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాట యోధుడు ఓ నా మాతృదేశమా సదా నీకు సేవ చేస్తూనే ఉంటాను ఉరిశిక్షపడిన జన్మ ఖైదు విధించిన బేడీల నీ నామస్మరణ చేస్తుంటాను అంటూ ఉరిచిచ్చే విధించినప్పుడు తనకు తానే ఉరితాడును ముద్దాడి మెడకు వేసుకున్న నవ యవ్వన పోరాట యోధుడు కాకోరి రైలు దోపిడీలో రాంప్రసాద్ బిస్మిల్లా చంద్రశేఖర్ ఆజాద్ రాజేంద్ర లహరి లతో కలిసి కీలక పాత్ర వహించి 1927 డిసెంబర్ 19న బ్రిటిష్ వారి మరణశిక్షతో అమరవీరుడయ్యాడు వారు గొప్ప మేధావి కవి తన రచనలతో దేశభక్తితో యువకులలో స్వాతంత్ర్య కాంచన రగిలించిన ప్రేరణ వారి జీవిత చరిత్ర నేటికీ స్ఫూర్తినిస్తాయి.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా

పోలీసులకు వ్యాసరచన పోటీలు: పోలీసు కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో బుధవారం నాడు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్‌లోని పోలీసు అధికారులు మరియు సిబ్బందికి రెండు కేటగిరీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు జరిగిన ఈ పోటీలలో పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు గల సిబ్బందికి, పనిప్రదేశంలో లింగ వివక్ష, అనే అంశంపై, ఎస్సై మరియు ఆపై స్థాయి అధికారులకు నేల స్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయడం, అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కమీషనరేట్‌కు చెందిన అన్ని పోలీసు స్టేషన్లు మరియు విభాగాల నుండి మొత్తం 117 మంది పోలీసులు ఈ పోటీలో పాల్గొన్నారు.

# కడప జిల్లా ఎస్.పి. ని కలిసిన కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా ఎస్.పి.ఆఫీస్ లో మర్యాదపూర్వకంగ కలిశారు ఈ సందర్భంగా ఎస్. పి.జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతిని జిల్లాలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్ పీర్, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ , బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీరాజ్ చట్ట సవరణ ఫైల్ పై సీఎం రేవంత్ సంతకం

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పంచాయతీరాజ్ చట్ట సవరణ ఫైల్ పై సీఎం రేవంత్ సంతకం తెలంగాణ: స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆ నిబంధనను తొలగించే పంచాయతీరాజ్ చట్ట సవరించే దస్త్రంపై సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేశారు. నేడు మంత్రివర్గ ఆమోదం తర్వాత ఈ ఫైల్ గవర్నర్ వద్దకు వెళ్లనుంది. ఆయన సంతకం తర్వాత ఆర్డినెన్స్ జారీ చేయబడుతుంది. దీని ప్రకారం, వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేసే అవకాశం ఉంటుంది.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ని ప్రారంభించిన: మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో విశాల సహకార పరపతి సంఘం వారిచే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్.
కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, డైరెక్టర్లు,ఇతర ముఖ్య నేతలు, అధికారులు.మొక్క జొన్న 2400 రూపాయల కనీస మద్దతు ధర తో వ్యవసాయ మార్కెట్ యార్డు కేంద్రాల్లో కొనుగోలు చేశారు.

# ఘనంగా కొమరం భీమ్ జయంతి

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు న్యూస్:**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గోమంగి మండల సాధన సమితి నాయకులు కూడ బొంజు బాబు, సల్లంగి ఉమామహేశ్వరరావు, కాతారి సురేష్ కుమార్, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు వంతల నాగేశ్వరరావు లు మాట్లాడారు. కొమరం భీమ్ 1901 అక్టోబర్ 22న తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా, సంకేపల్లి గ్రామంలో గోండ్ తెగకు చెందిన దంపతులకు జన్మించారు. అతను నిజాం పాలనపై "జల్, జంగల్, జమీన్" (నీరు, అడవి, భూమి) నినాదంతో పోరాడిన ఆదివాసీ విప్లవ వీరుడు. నిజాం అధికారాలకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన ఆయన, 1940లో సాయుధ పోలీసుల చేతిలో హత్యకు గురయ్యారు. నిజాం పాలనపై తిరుగుబాటు నిజాం పాలనలో ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించారు. పశువుల కాపర్లపై విధించిన అన్యాయమైన పన్నులకు వ్యతిరేకంగా , భూమికోసం, విముక్తి కోసం, కొమురం భీమ్ పోరరాడరని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సిపిఐ మండల కార్యదర్శి చంటిబాబు, గోమంగి మండల సాధన సమితి నాయకులు సల్లంగి కొండలరావు, బట్టి బాలాజీ, చల్లంగి చంటిబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంతల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# సోమిరెడ్డి చొరవతో తప్పిన ముప్పు

భారీవర్షాలతో నక్కలకాలువలో పెరిగిన ప్రవాహంవెంకటాచలం మండలం అట్రంవారికండ్రిగ వద్ద కాలువలో భారీగా పేరుకుపోయిన గుర్రపుడెక్కవెంటనే గుర్రపుడెక్కను తొలగించకపోతే పొలాలు ముంపునకు గురవుతాయని రైతుల ఆందోళనసమాచారం అందుకున్న వెంటనే అధికారులతో పాటు నాయకులను అప్రమత్తం చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిసోమిరెడ్డి ఆదేశాలతో ప్రొక్లెయిన్ తో అట్రంవారికండ్రిగ వద్దకు చేరుకున్న అధికారులు, చవటపాళెం పీఏసీఎస్ చైర్మన్ రావూరి రాధాకృష్ణమనాయుడు, సర్వేపల్లి రిజర్వాయర్ చైర్మన్ చల్లా నాగార్జునరెడ్డి తదితరులుప్రొక్లెయిన్ తో గుర్రపుడెక్కను తొలగించడంతో రైతులకు తప్పిన వరద ముప్పుసమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే సోమిరెడ్డికి ధన్యవాదములు తెలియజేసిన రైతులుపనులను పర్యవేక్షించిన సన్నారెడ్డి బాలకృష్ణ రెడ్డి, పేర్నాటి విజయసేనా రెడ్డి, పాపారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దువ్వురు చంద్ర మోహన్ రెడ్డి తదితరులు



జిల్లా యువజనోత్సవ వేడుకలు కర్నూలులోని రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాల ఫర్ ఉమెన్‌లో ఎంతో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవనీయులైన పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బి. దస్తగిరి, %ZP CEO, DEO, RIO, DVM-APTDC%, కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# "మీ డబ్బు మీ హక్కు" పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, అక్టోబర్ 22 :-**



"మీ డబ్బు %-% మీ హక్కు" అనే నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలలపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో "మీ డబ్బు %-% మీ హక్కు" అనే గోడ పత్రికను విడుదల చేశారు. యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. నరసింహారావు, ఎల్డీఎం రవీంద్ర కుమార్, యూనియన్ బ్యాంక్ నూనెపల్లే బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జున, డిఇఓ, కేజీబీవీ ప్రిన్సిపల్ తదితరులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించబడుతోందన్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు మరియు ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారని, అయితే కొన్ని సందర్భాల్లో ఈ ఆస్తులు పరిపక్వతకు వచ్చిన తర్వాత లబ్ధిదారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు, లేదా నామినీ వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు సాధ్యమైనంత వరకు లబ్ధిదారులు లేదా వారి చట్టపరమైన వారసులను సంప్రదించి ప్రయోజనాలు అందించడానికి కృషి చేస్తున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో అది సాధ్యం కావడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కారణంగా పెద్ద మొత్తంలో నిధులు బ్యాంకులు, బీమా సంస్థలు మరియు ఇతర ఆర్థిక సంస్థల్లో క్లెయిమ్ చేయని రూపంలో నిల్వగా మిగిలిపోతున్నాయని తెలిపారు.

# ముఖ్యమంత్రి జిల్లాల్లో ఇచ్చిన హామీలపై చర్యలు తీసుకోండి

### థర్డ్ ఫేస్ రీ సర్వే త్వరగా పూర్తి చేయాలి

**కర్నూలు ,అక్టోబర్ 22**



:-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలలో ఇల్లు లేని వారికి ఇంటి సౌకర్యం కల్పించడంపై ఇచ్చిన హామీల పై చర్యలు మరియు 3వ విడత రీ సర్వే ను త్వరగా పూర్తిచేసే చర్యలు తీసుకోవాల్సిందిగా సీసీఎల్ఏ జయలక్ష్మి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం ఉదయం విజయవాడ నుండి సీసీఎల్ఏ జయలక్ష్మి అన్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన వల ప్రకారం ఇల్లులేని వారికి ఇంటి సౌకర్యం కల్పించే చర్యలు వెంటనే తీసుకోవాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ప్రస్తుతం జరుగుతున్న మూడో విడత రీ సర్వే పెండింగ్ పనులను ను త్వరగా పూర్తి చేయాలని , హౌసింగ్ ఫర్ ఆల్ కు సంబంధించి రివ్యూ చేసి కాలనీలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాకు వచ్చినప్పుడు ఇచ్చిన వాగ్దానాల పై చర్యలు తీసుకుంటున్నామని వాటిపై నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ సీసీఎల్ఏ కి తెలియజేశారు. విజయవాడ నుండి అడిషనల్ సీసీఎల్ఏ వెంకట మురళి కూడా వీడియోకాన్ఫరన్స్ లో పాల్గొన్నారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ , డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , హౌసింగ్ పీడీ చిరంజీవి , అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి ,ఆర్డిఓ సందీప్ కుమార్ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నాగ ప్రసూన, సునీత బాయి, ఏడి సర్వే ముని కన్నన్ , తాహ సిల్దార్ శ్రీనాథ్ , సూపరింటెంట్ ప్రకాష్ బాబు మొదలగు వారు పాల్గొన్నారు.

ఈరోజు కర్ణాటక డిప్యూటీ సీఎం డి కె శివకుమార్ మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం ను కుటుంబ సమేతంగా కలిసి స్వామిని దర్శించుకోవడం జరిగినది దర్శనంతరం డీకే శివకుమార్ గారితో మంత్రాలయం శాసనసభ్యులు వై. బాలనాగరెడ్డి మరియు వైఎస్ఆర్సిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు ఆర్. పురుషోత్తం రెడ్డి మరియు మంత్రాలయం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదిపరులు కలవడం జరిగింది



# అర్హులందరికీ అక్రిడేషన్లు ఇస్తాం

**సమాచార శాఖ సంచాలకులను కలిసిన ఏపీయూడబ్ల్యూజే నేతలు**

**హామీ ఇచ్చిన సంచాలకులు విశ్వనాథన్**

**విజయవాడ,అక్టోబర్ 22:**



రాష్ట్రంలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడేషన్లు ఇస్తామని సమాచార శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ హామీ ఇచ్చారు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం సమాచార శాఖ కమిషనర్ కేఎస్ విశ్వనాథాన్ని ప్రతినిధుల బృందం కలిసి జర్నలిస్టుల సమస్యలు కొత్త అక్రిడేషన్ల అంశాలను సుదీర్ఘంగా సంచాలకులతో చర్చించారు ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ, ఉపాధ్యక్షులు చావా రవిల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం సమాచార శాఖ సంచాలకులను కలిసి వినతిపత్రం సమర్పించారు

రాష్ట్రంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని, దీనికి ఇటీవల జారీ చేసిన జీవో ప్రకారం రాష్ట్ర, జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేసి వెంటనే కార్యాచరణ ప్రారంభించాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్న జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ, ప్రొఫెషనల్ ఎథిక్స్ కమిటీ, వెల్ఫేర్ ఫండ్ కమిటీ వంటి వివిధ జర్నలిస్ట్ ప్రొఫెషనల్ కమిటీలను తిరిగి ఏర్పాటు చేయాలని కోరారు వాటిల్లో గతంలో మాదిరిగా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను, ఆయా కమిటీల్లో నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో స్థాపించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ పథకాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. పాత్రికేయులు, యాజమాన్యాల భాగస్వామ్యంతో పత్రికలకు మీడియా సంస్థలకు ప్రభుత్వం జారీ చేసే ప్రకటన బిల్లుల నుండి ఐదు శాతం మినహాయించి జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్కు జమచేసి బలోపేతం చేయాలని కోరారు. ఇబ్బందుల్లో ఉన్న పాత్రికేయులను ఆదుకునేందుకు వ్యవస్థను గతంలో మాదిరిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ను పటిష్టం చేసి అవసరమైన బడ్జెట్ లు కేటాయించాలని కోరారు .అకాడమీ నియమావళి ప్రకారం వివిధ కార్యకలాపాలు చేపట్టడానికి వీలుగా గవర్నింగ్ కౌన్సిల్, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో నియమించాలని విన్నవించారు. వృత్తిలో ప్రతిభ కనబరిచిన పాత్రికేయులకు, ఫోటో జర్నలిస్టులను, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందిని ప్రోత్సహించేందుకు వీలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసి ఈమధ్య నిలిపివేసిన రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టు పురస్కార ప్రధాన కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని కోరారు .అలాగే సుదీర్ఘకాలం వృత్తిలో సేవలు అందించిన సీనియర్ పాత్రికేయులను జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించే ఆనవాయితీని తిరిగి ప్రారంభించాలని కోరారు .పాత్రికే వృత్తిలో శిక్షణ నైపుణ్యం పెంపొందించుకోవడానికి వీలుగా ఉన్నత విద్యాభ్యాసానికి వృత్తి పరికరాలు కొనుగోలు చేసుకోవడానికి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయాలని సంచాలకులను విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డుల పథకాన్ని పటిష్టంగా అమలు చేయడానికి, పథకం అమలను పర్యవేక్షించడానికి వీలుగా సమాచార శాఖ ,ఆరోగ్యశ్రీ ట్రస్ట్, జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులతో ఒక త్రైపాక్షగా కమిటీని నియమించాలని సూచించారు. 2016లో ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేసి గత ప్రభుత్వం నిలిపివేసిన వర్కింగ్ జర్నలిస్ట్ ప్రమాద బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని కోరారు .వర్కింగ్ జర్నలిస్టులు, నాన్ జర్నలిస్ట్ కేటగిరీల సిబ్బందికి వేజ్ బోర్డు సిఫారసుల ప్రకారం వేతనాలు అమలు చేయడానికి వీలుగా కార్మిక శాఖ ద్వారా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. వేజ్ బోర్డు సిఫార్సులు పర్యవేక్షించడానికి చట్ట ప్రకారం గతంలో మాదిరిగా త్రైపాక్షగా కమిటీలను ఏర్పాటు చేయాలని సంచాలకులను కోరారు .విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపైన, మీడియా సంస్థలపైన దాడులు అరికట్టడానికి మహారాష్ట్ర తరహాలో మన రాష్ట్రంలో కూడా ఒక ప్రత్యేక చట్టాన్ని తేవాలని విన్నవించారు. కరోనాకాలంలో రద్దయిన జర్నలిస్టుల రైల్వే రాయితీ ప్రయాణ సదుపాయాన్ని పునరుద్ధరించడానికి కేంద్రంతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు .చిన్న, మధ్య తరహా పత్రికల మనుగడ కొనసాగటానికి వీలుగా ఆయా సంస్థలకు రొటేషన్ పద్ధతి పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రచార ప్రకటనలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు .దేశంలో పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా వయోభారంతో వృత్తి నుండి విరమించుకున్న వయోధిక పాత్రికేయులకు పింఛన్ సదుపాయాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అక్రిడేషన్తో నిమిత్తం లేకుండా సీనియార్టీ ప్రాతిపదికన పనిచేస్తున్న పాత్రికేయులు అందరికీ అదే విధంగా ఇటీవల వృత్తి నుండి విరమణ చేసిన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ,అదే విధంగా కేటాయింపులు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనేతర పాత్రికేయులకు సమీప మైదాన ప్రాంతాల్లో స్థలాలు కేటాయించాలని అందుకని జారీ చేసిన ఇళ్ల స్థలాల జీవాలను సవరించాలని సమాచార శాఖ సంచాలకులకు విజ్ఞప్తి చేశారు. వీటిపై సమాచార శాఖ సంచాలకులు విశ్వనాథం సానుకూలంగా స్పందించారు వీటిపై తక్షణమే సమావేశాలు నిర్వహించి అందరికీ అనుగుణమైన నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ దాసరి నాగరాజు ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంబాబు స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఏడుకొండలు తదితర నాయకులు హాజరయ్యారు

# ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయం


**ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం ఏపీ రైతులకు కొత్త అవకాశాలకు నాంది**

**ఏపీ ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, ఎగుమతులకు మంత్రి లోకేష్ ప్రాధాన్యం**

**అమెరికా అధిక సుంకాల నేపథ్యంలో కొత్త అంతర్జాతీయ మార్కెట్లు అన్వేషించే లోకేష్ దృష్టి ప్రశంసనీయం**

**ఆస్ట్రేలియాలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా మంత్రి లోకేష్ ఆలోచనలకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు**

**అమరావతి, అక్టోబర్ 22:**



రాష్ట్ర ఆక్వా రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు మంత్రి నారా లోకేష్ గారు చేస్తున్న కృషి అభినందనీయం అని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం కొత్త అవకాశాలకు నాంది కానుందని ఆయన అన్నారు. అమెరికా విధించిన అధిక సుంకాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు కల్పించాలనే లోకేష్ దూరదృష్టి ప్రశంసనీయం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా ఆలోచించిన మంత్రి లోకేష్ నిబద్ధతను ఆయన అభినందించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, నిల్వ సామర్థ్యం, ప్రాసెసింగ్, కోల్డ్ చైన్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు.

ఏపీ సీ ఫుడ్ బ్రాండ్‌కి అంతర్జాతీయ గుర్తింపు తేవాలన్న మంత్రి లోకేష్ సంకల్పం రాష్ట్రానికి గౌరవం తెస్తుందని అన్నారు. రాష్ట్రానికి 1,000 కిలోమీటర్ల విస్తీర్ణం గల సముద్రతీరం ఆక్వా పరిశ్రమకు బలమైన ఆధారమని, ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సాంకేతిక రంగాల్లో మంత్రి లోకేష్ చూపుతున్న ప్రగతిశీల ఆలోచనలను ప్రశంసిస్తూ, వెస్ట్రన్ సిడ్నీ వర్సిటీతో సంయుక్త పరిశోధన కార్యక్రమాలకు తీసుకుంటున్న చర్యలు ఆహ్వానించదగినవని అన్నారు. రైతులకు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నాలజీ అందించే చర్యలు ప్రశంసనీయం అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పెట్టుబడుల వర్షం కురుస్తోందని, ఆక్వా రంగం అభివృద్ధి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఇండస్ట్రియల్ సెక్టార్‌ను అభివృద్ధి చేయండి

**నూతన పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇవ్వండి**

**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, అక్టోబర్ 22:**



జిల్లాలో ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచి, నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (%ణఅర్తీఅష్ ×అఎబర్తీఅవం ఖఅఎ జుఞజూశీతీ ్రాతీశీఎశీఅశీఅ జశీఎఎఱవవ%) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, అలాగే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగ అభివృద్ధి ద్వారానే నిరుద్యోగ యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. అందుకే నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పూర్తి స్థాయి సహకారం అందించాలని... వారు పరిశ్రమలు స్థాపించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించి, అన్ని అనుమతులను వేగవంతంగా మంజూరు చేయాలని సూచించారు. ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశ్రమల స్థాపకులతో నేరుగా సమావేశమై, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించకపోతే జిల్లాలో వృద్ధి రేటు తగ్గే ప్రమాదం ఉందని అందుకే ప్రతి అధికారి సక్రమ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ డెస్క్ విధానం ద్వారా అందిన దరఖాస్తులపై సమయానికి అనుమతులు ఇవ్వాలని ఆమె సూచించారు. గత త్రైమాసిక కాలంలో మొత్తం 1,353 పరిశ్రమల దరఖాస్తులు అందగా, వాటిలో 1,278 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయబడ్డాయి, ఇంకా 75 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. పరిశీలనలో ఉన్న వాటిపై పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీస్ తదితర శాఖలు నిర్ణీత గడువులోపు చర్యలు పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. అలాగే చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహం కోసం పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీల సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి పథకాల కింద జిల్లాలో ఉత్పాదక మరియు సేవా రంగాలకు చెందిన 25 యూనిట్లకు రూ. 210.37 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కమిటీ ఆమోదించింది. జిల్లాలో పారిశ్రామిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేసి, కొత్త పరిశ్రమలను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.





# హెల్త్ ప్రాబ్లమ్స్ వస్తాయట..



మ్యారేజ్ అయ్యాక అందరూ హ్యాపీగా ఉండాలని కోరుకుంటారు. కానీ, అలా అందరికీ జరుగదు. దీనికి చాలా కారణాలు ఉంటాయి. దీని కారణంగా మానసికంగానే కాదు, ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. కుటుంబంలో ఉన్న సమస్యలకీ, ఆరోగ్య సమస్యలకి సంబంధం ఉందా అంటే ఉందనే చెబుతున్నాయి ఎన్నో పరిశోధనలు. కుటుంబంలో గొడవల కారణంగా మానసిక సమస్యలు పెరుగుతాయి. దీని వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. అవేంటో తెలుసుకోండి. 2016లో ఓ అమెరికన్ జర్నల్‌లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం గొడవలు ఉన్న సంబంధంలో ఉన్నవారికి రక్తపోటు కూడా ఉన్నట్లు చెబుతారు. అంతేకాదు, మహిళల్లో కంటే పురుషుల్లోనే హైబీపి ఉంటుందని తేలింది. హైబీపి వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి.

ప్రేమ మిమ్మల్ని ఎంత ఉత్సాహంగా, ఒంటరిగా, మానసికంగా దృఢంగా ఉంచుతుం దో, దానికి విరుద్ధంగా కూడా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఒంటరి తనం, నిరాశ, ఇతర విషయాలు వ్యక్తులను ప్రభావితం చేస్తాయి. అదే వ్యక్తి మంచి రిలేషన్‌లో ఉంటే సమస్యల ఒత్తిడి తగ్గుతుంది. మంచి కుటుంబం, సంతోషక రమైన జీవితం ఓ వ్యక్తిని ఎక్కువ కాలం జీవించేలా చేస్తుంది. 2016లో నిర్వ హించిన ఓ అధ్యయనం ఈ విషయాన్ని చెబుతోంది. ఒత్తిడి సమస్యలు, వృద్ధాప్య ప్రభావాల మధ్య సంబంధాన్ని కనుగొన్నారు. దీని ప్రకారం గొడవలతో బాధపడేవారికంటే సంతోషంగా ఉండే వారు ఎక్కువ కాలం జీవిస్తారు. అధిక బరువు.. సరిలేని రిలేషన్ షిప్ వల్ల బరువు కూడా పెరుగుతారట. 8వేల మందికిపై జరిగిన అధ్యయనంలో వారి పార్టనర్స్‌తో గొడవ పడేవారు విపరీతంగా బరువు పెరగారని, వారికి షుగర్, హైబీపి వంటి సమస్యలు కూడా ఉన్నట్లు గుర్తించారు. గుండె సమస్యలు.. సంబంధాల్లో గొడవలు వచ్చినప్పుడు మనసుకి బాధగా ఉంటుంది. అలాంటప్పుడు నా గుండె సగిలిపోయింది అంటారు. నిజానికీ ఇది బాధతో చెప్పినప్పటికీ ఇది నిజమేనట. సంబంధంలో సమస్య వచ్చినప్పుడు మీ రక్తపోటు పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు పెరుగుతున్నాయని తేలింది.

# టేస్టీ.. టేస్టీ.. స్మూతీలు తాగితే...



షుగర్ పేషెంట్స్ ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. డయాబెటిస్ ఉన్నవారు.. వేయించిన ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్స్ వంటి అనారోగ్యకరమైన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని మనకు తెలిసినప్పటికీ.. వారి డైట్‌లో పోషకాలతో కూడిన ఆహారం ఎంచుకోవడం చాలా ముఖ్యం. కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన ఆహారం తీసుకుంటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. షుగర్ పేషెంట్స్ స్మూతీలను దూరం పెడుతుంటారు, అవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయనే అపోహలో ఉంటారు. అయితే, డయాబెటిక్స్ స్మూతీలను పూర్తిగా మానేయాల్సిన పని లేదు. ఎందుకంటే మీకు కావలసిన పోషకాలను వీటి ద్వారా పొందవచ్చు, అవి రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్‌లో ఉంచడానికి తోడ్పడతాయి. మీరు చేయాల్సిందల్లా డయాబెటిస్-ఫ్రెండ్లీ స్మూతీస్ తీసుకోవడమే.?

తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను ఎంచుకోండి.. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, బొప్పాయి, పీచెస్, యాపిల్స్, చెర్రీస్ వంటి పండ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇవి తీసుకుంటే రక్తంలో చక్కెర నెమ్మదిగా విడుదల అవుతుంది, తద్వారా బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి.

కూరగాయలు యాడ్ చేసుకోండి.. పాలకూర, కాలే, దోసకాయ, బీట్‌రూట్, సెలెరీ, క్యారెట్ వంటి కూరగాయలను మీ స్మూతీస్‌లో యాడ్ చేసుకోవచ్చు. వీటిలో ఫైబర్, పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. మన ఆరోగ్యానికి ప్రొటీన్ చాలా ముఖ్యం. మీ స్మూతీస్‌లో పెరుగు, తక్కువ కొవ్వు పాలు, బాదం పాలు, సోయా పాలు, ఓట్ పాలు యాడ్ చేసుకుంటే.. మరింత హెల్తీగా తయారవుతుంది.



చక్కెర వద్దు.. స్మూతీలు కొద్దిగా తీపిగా ఉంటాయి. పంచదార కలపడానికి బదులుగా, ఖర్జూరం, పండిన పండ్ల వంటి సహజ చక్కెప పదార్థాలను ఉపయోగించండి. బాదం, పీనట్ బటర్, చియా గింజలు, అవిసె గింజలు, అవకాడో వంటి మంచి కొవ్వులను మీ స్మూతీలో ఉపయోగించవచ్చు. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి సహాయపడే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో మెండుగా ఉంటుంది.



పండిన బొప్పాయి ముక్కలు - 1 కప్పు, పండిన అరటిపండు - చిన్నది, పెరుగు - 1 కప్పు, చియా విత్తనాలు - 1 టీస్పూన్. ఈ పదార్థాలన్నీ బ్లెండర్‌లో వేసి స్మూత్ టెక్స్చర్ వచ్చేవరకు బ్లెండ్ చేయండి. ఆ తర్వాత టేస్టీ స్మూతీ ఎంజాయ్ చేయండి. బొప్పాయి, అరటిపండు రెండింటిలోనూ తక్కు వగా ఉంటుంది, డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించ డంలో సహాయ పడతాయి. ఈ స్మూతీలో విటమిన్ సి, విటమిన్ ఎ, పొటా షియం, ఫోలేట్ వంటి పోషకాలు నిండి ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పెరుగులో ప్రొటీన్ ఉంటుంది. ఇన్సులిన్ స్పైక్‌ను నివారిస్తుంది.



కావలసినవి.. యాపిల్ - 1 మీడియం సైజు, ఖర్జూరం - 2, తియ్యని వోట్ పాలు / బాదం, పాలు - 1 కప్పు, దాల్చినచెక్క - 1/4 టీస్పూన్, పైన పేర్కొన్న పదార్థాలన్నీ బ్లెండర్‌లో వేసి క్రీములా అయ్యే వరకు బ్లెండ్ చేయండి. యాపిల్, ఖర్జూరాలలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. విటమిన్ ఏ, సి కూడా పుష్కలంగా ఉంటాయి. ఖర్జూరంలో ఐరన్, పొటాషియం ఉంటాయి. డ్రాగన్ ఫ్రూట్ - 1, తాజా కొబ్బరి నీరు -్ 1 కప్పు, చియా విత్తనాలు - 1 టీస్పూన్ కొన్ని పుదీనా ఆకులు (8 నుంచి 10), పైన పేర్కొన్న పదార్థాలన్నీ బ్రెండర్‌లో వేసి బ్లెండ్ చేయండి. ఆ తర్వాత టేస్టీ.. టేస్టీ స్మూతీని ఎంజాయ్ చేయండి.్ డ్రాగన్ ఫ్రూట్‌లో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిలో విటమిన్లు సి, బి, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. దీనిలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గిస్తాయి.



# కొబ్బరిని కూరల్లో వేయడం మంచిదేనా..







సాధారణంగా కొబ్బరినూనె ఆరోగ్యానికి మంచిది. కేరళ ప్రజలు దీనిని ఎక్కువగా వాడతారు. అయితే, దీనిని వాడడం మంచిది కాదని కొంతమంది భయపడతారు. అందులో నిజం ఉందా లేదా తెలుసుకోండి. కొబ్బరి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని తక్కువగా వాడాలి. కొబ్బరి కూరల్లో వేస్తే బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. ఇందులో పీచు పదార్థం ఉంటుంది. అది ఆరోగ్యానికి చాలా మంచిది. కొబ్బరి పాలలో యాంటీ ఆక్సిడెంట్ అందించే లారిక్ యాసిడ్ కూడా ఇందులో ఉంటుంది. కానీ, కొబ్బరిని పాలలా చేసినప్పుడు ఫైబర్ తగ్గుతుంది. కొబ్బరిని ఫ్రై చేసి తినడం మంచిది కాదు. ఎందుకంటే కొబ్బరిని వేడి చేసినప్పుడు అందులోని సుగంధ పాలీసైక్లిక్ హైడ్రోకార్బన్స్ ఏర్పడతాయి. కొబ్బరిని కాల్చినప్పుడు ఎర్రగా అయిపోతుంది. దీని వల్ల అసిడిటీ, గుండెల్లో మంట, పేగు సమస్యలు వస్తాయి.

కొబ్బరి తురుము, పాలు.. కొబ్బరి తురుము వేసినా పాలను తక్కువగా వేయడం మంచిది. ఇది శరీరానికి శక్తిని అందించగలదు. ఇందులో మాంగనీస్, సెలీనియంలు ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఆరోగ్యకరమైన ఆహారం కూడా. ఇది చెడు కొలెస్ట్రాల్‌ని పెంచి మంచి కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది కాబట్టి, ఇందులోని కొవ్వు వల్ల కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. ఇక కొబ్బరి పాలు, కొబ్బరితో ఫుడ్ చేసి తింటే త్వరగా ఆకలి అవుతుంది. కాబట్టి, దీన్ని తక్కువగా తీసుకోవాలి. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. మొత్తంగా కొబ్బరి ఆరోగ్యానికి మంచిది. అలా అని ఎక్కువగా తినడం, ఫ్రై చేసి తినడం అంత మంచిది కాదు. కొద్ది పరిమాణంలో అది కూడా అలానే తినడం మంచిది. దీనిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

# చిలగడదుంపతో.. మచ్చలేని అందమైన చర్మం

మనం తీసుకునే ఆహారం, మన సౌందర్య పోషణలో కీలక పాత్ర పోషిస్తుందని మనకు తెలుసు. ముఖ్యంగా మన డైట్‌లో తాజా కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకుంటే వాటిలో సమృద్ధిగా ఉండే పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయని నిపుణులు చెబుతూ ఉంటారు. మీ అందాన్ని సంరక్షించుకోవడానికి, మీరు తీసుకునే ఆహారంలో రకరకాల కూరగాయలు తీసుకోవడం చాలా ముఖ్యం. సౌందర్య పోషణకు.. చిలగడదుంప సహాయపడుతుందని అంటున్నారు నిపుణులు. చర్మ ఆరోగ్యానికి మేలు చేసే.. అనేక పోషకాలు దీనిలో ఉన్నాయి. మీ అందాన్ని పెంపొందించడానికి.. చిలగడదుంపను ఎందుకు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?

ఎండ దెబ్బతినకుండా కాపాడుతుంది..

చిలగడదుంపలో బీటా - కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్‌గా మారుతుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఏ సూర్యరశ్మి కారణంగా చర్మకణాలు దెబ్బతిన కుండా రక్షిస్తుంది. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా రక్షిస్తుంది.






చిలగడదుంపలో బీటా - కెరోటిన్ అధికంగా ఉంటుందని మనకు తెలుసు. బీటా - కెరోటిన్ రిచ్ ఫుడ్స్ తరచూ తీసుకుంటే.. చర్మం మెరుస్తూ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అదనంగా, చిలగడదుంపలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌ని తగ్గిస్తాయి. దీర్ఘకాలిక చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. చిలగడదుంపలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. దీనికి యాంటీఏజింగ్ గుణాలుఉంటాయి. విటమిన్ సి కొల్లాజెన్ సంశ్లేషణలో కీలక పాత్ర పోషిస్తుంది, ఇది చర్మ స్థితిస్థాపకత, ఇతర అంశాలను ప్రభావితం చేస్తుంది.



చిలగడదుంపలోని విటమిన్ ఏ ముడతలు, పొడి చర్మాన్ని నివారించడానికి సహాయపడుతుంది. మీరు మృదువైన, యవ్వనంగా చర్మం సొంతం చేసుకోవాలనుకుంటే.. మీ డైట్‌లో చిలగడదుంపను కచ్చితంగా చేర్చుకోండి.

మచ్చలు మాయం.. చిలగడదుంపలోని యాంథోసైనిన్స్‌కు యాంటీఆక్సిడెంట్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఈ గుణాలు నల్ల మచ్చలు, పొక్కులను నివారిస్తాయి. చిలగడదుంపలో క్యాన్సర్ నిరోధక గుణాలు కూడా ఉన్నాయని.. అధ్యయనాలు చెబుతున్నాయి. జుట్టుకు మంచిది.. చిలగడదుంపలోని బీటా-కెరోటిన్ జుట్టు రాలడం, పల్చబడటాన్ని తగ్గిస్తుంది. చిలగడదుంపలో విటమిన్ ఏ, సి తోపాటుగా విటమిన్ బీ - కాంప్లెక్స్, విటమిన్ ఇ, పొటాషియం, మాంగనీస్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఈ పోషకాలు కేశ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.



# ఎముకలు బలంగా మారతాయి..



యోగా అనేది మనం పురాతన కాలం నుంచే పాటిస్తున్న సాధన. దీని వల్ల మన ఎముకలు బలంగా మారతాయి. బాడీలో ఫ్లెక్సీబిలిటీ పెరుగుతుంది. అయితే, ఈ రోజుల్లో చిన్న వయసులోనే ఎముకలు బలహీనమవ్వడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. చక్కని హెల్దీ ఫుడ్ తీసుకుంటే కొన్ని యోగాసనాలు చేయడం వల్ల ఎముకలు బలంగా మారతాయి. మరి అలాంటి ఆసనాలు ఏంటో తెలుసుకోండి. ఈ ఆసనం ఎంత ఎక్కువగా చేస్తే కాళ్లు, పాదాలు అంత బ్యాలెన్స్‌గా ఉంటాయి. ఎలా చేయాలంటే ముందుగా నిలబడండి. రెండు చేతులని పైకి లేపి నిటారుగా ఉంచండి.ఇప్పుడు ఓ కాలు పైకెత్తి మరొక కాలు మోకాలితో బ్యాలెన్స్ చేయాలి. 30 సెకన్ల పాటు ఉండి తర్వాత నాలుగు నుండి ఐదు సార్లు రిపీట్ చేయాలి. ఉత్కటాసనం.. ఇది కూడా మీ తొడలు, పొత్తికడుపు, తుంటిలో బ్యాలెన్స్ చేసి బలాన్ని పెంచేందుకు యోగా చేయొచ్చు. ఈ యోగా చేయాలంటే ముందుగా నుంచోవాలి. ఇప్పుడు రెండు చేతులని పైకి లేపి మెల్లిగా నడుము భాగాన్ని కిందకి వంచాలి. ఈ ఆసనం మీ వీపు, తొడలు, తుంటిని బలంగా చేస్తుంది. వెన్నెముక నిటారుగా చేస్తుంది. మీ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. మనస్సుని ప్రశాంతంగా చేస్తుంది. ముందుగా వెల్లకిలా పడుకునేలా చేయండి. ఇప్పుడు కాళ్ళని వంచి హిప్ వెడల్పుగా ఉంచండి. మీ అర చేతులని నేలపై పక్కపక్కనే పెట్టండి. నెమ్మదిగా గాలి పీలుస్తూ తుంటిని నేల నుండి పైకి లేపాలి. రెండు పాదాలను నేలపై గట్టిగా ఉంచండి. ఇప్పుడు నడుము భాగాన్ని ఉంచి పైకి ఎత్తడానికి ప్రయత్నించండి. ఇదే పొజిషన్‌లో గాలి పీలుస్తూ కాసేపు ఉండి తిరిగి నార్మల్ పొజిషన్‌లోకి రావాలి. ఉందుగా నిలబడండి. పాదాలను కొద్దిగా ఎడంగా ఉంచండి. నేరుగా ముందుకు చూడండి. కుడి పాదాన్ని నెమ్మదిగా కుడివైపుకి తిప్పండి. ఈ సందర్భంలో మీ రెండు మడమలు సమానంగా ఉండాలి. డీప్ బ్రీథ్ తీసుకుని శరీరాన్ని కుడివైపుకి వంచుతూ కుడి పాదాన్ని కుడి చేత్తో పట్టుకోండి. ఎడమ చేయిని చాచి పైకి పెట్టండి. కాసేపు అదే పొజిషన్‌లో ఉండండి. ఇప్పుడు మీ ఎడమ చేతిని మీ కళ్ళతో చూడడానికి ప్రయత్నించండి.

శరీరాన్ని కొద్దిగా తిప్పండి. డీప్ బ్రీథ్ తీసుకోండి. ప్రతి వైపు 10 సార్లు ఇలానే చేయండి.

# బరువు తగ్గడానికి వాకింగ్ చేస్తున్నారా..

వాకింగ్.. చాలా తేలికైన, చవకైన.. అందరికీ అందుబాటులో ఉండే వ్యాయామం. నడవటానికి ఎలాంటి సాధనలు అవసరం లేదు, మనకు వీలు చిక్కినప్పుడు కొంతసేపు వాకింగ్ చేయవచ్చు. బరువు తగ్గాలనుకునేవారి ఫస్ట్ ఆప్షన్ కూడా ఇదే అని చెప్పొచ్చు. రోజూ అరగంట పాటు వ్యాయామ ం చేస్తే.. శరీరంలో క్యాలరీలు ఎఫెక్టివ్‌గా బర్న్ అవుతాయి, శరీరంలో కొవ్వు కరుగుతుంది. మీరు, బరువు తగ్గడానికి వాకింగ్ చేస్తుంటే.. మీరు చేయవలసిన, చేయకూడని పనులు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం. లక్ష్యాలు పెట్టుకోండి.. మీరు వెయిట్ లాస్ జర్నీలో షార్ట్ టెర్మ్ గోల్స్ పెట్టుకుంటే.. మీకు మోటివేషన్ లభిస్తుంది. వారానికి ఇంత బరువు తగ్గాలనే లక్ష్యాన్ని పెట్టుకోండి. కేలరీలు కరిగించండి.. మీరు బరువు తగ్గాలనుకుంటే.. వాకింగ్‌తో పాటు వేరే వ్యాయామాల పైనా దృష్టిపెట్టండి. ఇలా చేస్తే రోజూ వారీ ఎక్కువ కేలరీలను బర్న్ చేయవచ్చు. ఏరోబిక్స్, యోగా వంటివి ప్రాక్టిస్ చేయండి. ఆహారం తక్కువగా తింటే బరువు తగ్గుతారని అపోహలో చాలామంది ఉంటారు. దీంతో ఏదో పూట ఆహారం తిన డం మానేస్తూ ఉంటారు. ఇది కేవలం అపోహ మాత్రమే అని నిపుణులు అంటున్నారు. బరువు తగ్గాలనుకునేవారు.. పోషకాలు సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహా రం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇవి బరువు తగ్గడా నికి సహాయ పడటంతో పాటు.. ఆరోగ్యానికి మేలు చేస్తాయి. డైట్‌లో పండ్లు, కూరగాయలు, లీన్ ప్రొటీన్లు, తృణధాన్యాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు చేర్చుకోండి.



హైడ్రేట్‌గా ఉండండి.. రోజంతా పుష్కలంగా నీరు తాగాలి. శరీరం హైడ్రేట్‌గా ఉంటే.. జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగండి. మీ డైట్‌లో ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోండి.వాకింగ్ చేస్తున్నారని ఎక్కువగా తింటే.. ఏమి ఉపయోగం ఉండదు. ఇలా చేస్తే, బరువు తగ్గడానికి బదులుగా, పెరిగే అవకాశం ఉంది. మీ ఫుడ్ పోర్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుకోండి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోండి. మీ ఆహారంలో పండ్లు, కూరగా యలు, తృణధాన్యాలు, చిక్కుళ్లు వంటి ఫైబర్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి. ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. తద్వారా మీరు బరువు తగ్గడానికి సహాయపడతాయి. ప్రశాంతంగా నిద్రపోండి. రోజూ రాత్రి 7 నుంచి 9 గంటలు ప్రశాంతంగా నిద్రపో వాలని లక్ష్యం పెట్టుకోండి. నిద్రలేమి హార్మోన్ల అసమతుల్యతకు దారితీయ వచ్చు. ఇది మీ వెయిట్ లాస్ జర్నీకి అడ్డుపడొచ్చు. చాలామంది ఆహారం మానేస్తే.. బరువు తగ్గుతారని అనుకుంటూ ఉంటారు. ఇది మీ ఆరోగ్యానికి హాని చేస్తుంది. అతేకాదు, కొందరు క్రాష్ డైట్‌లను ఫాలో అవుతూ ఉంటారు. ఇవి కూడా అనారోగ్యా లకు కారణం అవుతాయని నిపుణులు అంటున్నారు.

# అటు షూటింగ్, ఇటు ఎడిటింగ్..



రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న పాన్ ఇండియా మూవీ 'పెద్ది' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, శివరాజ్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. సినిమా సగం పూర్తయిందని, వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్‌గా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. షూటింగ్, ఎడిటింగ్ ఒకేసారి చేస్తూ, అనుకున్న సమయానికి సినిమాను విడుదల చేయడానికి చిత్ర యూనిట్ కృషి చేస్తోంది. త్వరలో మొదటి పాటను విడుదల చేయనున్నారు.

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ 'పెద్ది'. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ యాక్టర్ శివరాజ్ కుమార్ పవర్‌ఫుల్ రోల్ ప్లే చేస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఇప్పుడు ఓ కీలక అప్డేట్ అందించారు.

'పెద్ది' సినిమాని వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాడానికి సన్నాహాలు చేస్తున్నారు. దానికి తగ్గట్టుగానే షూటింగ్ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు. సినీ కార్మికుల సమ్మె కారణంగా కొన్ని రోజులు బ్రేక్ తీసుకున్న టీమ్. మళ్లీ బిజీ అయిపోయింది. ఓవైపు చిత్రీకరణ చేస్తూనే, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఏ రోజు షూట్ చేసిన ఫుటేజీని ఆరోజే ఎడిటింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది.

"పెద్ది ఎడిటింగ్ ప్రాసెస్ జరుగుతోంది. ఒకేసారి షూటింగ్, ఎడిటింగ్ చేస్తూ చిత్ర బృందం 24 గంటలూ పనిచేస్తోంది. సినిమా నిర్మాణం సగం పూర్తయింది" అని మేకర్స్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 'వర్క్ లో కీ క్రాఫ్ట్స్ మెన్' అంటూ ఈ సందర్భంగా ఓ ఫోటోని కూడా షేర్ చేశారు. ఇందులో డైరెక్టర్ బుచ్చిబాబుతో పాటుగా సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి కనిపిస్తున్నారు

# 'అఖండ 2' రిలీజ్ ఎప్పుడో..




నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ మోస్ట్ సక్సెస్ ఫుల్ హీరో – డైరెక్టర్ కాంబో ఇది. వీరిద్దరి కలయికలో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ విజయాలు సాధించాయి. దీంతో ప్రస్తుతం ఈ ఇద్దరూ కలిసి చేస్తున్న 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దసరా స్పెషల్ గా థియేటర్లలోకి వస్తుందనుకున్న ఈ సినిమా పోస్ట్ పోన్ అయింది. విడుదల వాయిదా పడటానికి కారణమేంటో బాలయ్య వెల్లడించారు. అంతేకాదు మళ్లీ రిలీజ్ ఎప్పుడో ప్రకటించారు.

'అఖండ 2' సినిమాని సెప్టెంబర్ 25వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని మేకర్స్ అప్పుడెప్పుడో ప్రకటించారు. దసరా స్లాట్ ని బుక్ చేసుకున్న ఫస్ట్ మూవీ ఇదే. కానీ అదే తేదీకి పవన్ కళ్యాణ్ 'ఓజీ' సినిమాని షెడ్యూల్ చేయడంతో అఖండ సీక్వెల్ వెనక్కి తగ్గే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పిన సమయానికే వస్తుందని టీమ్ చెప్పుకుంటూ వచ్చింది. అయితే చివరకు విడుదల వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పోటీకి భయపడే పోస్ట్ పోన్ చేసుకున్నారని పవర్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. అయితే బాలయ్య మాత్రం మ్యూజిక్ డైరెక్టర్ థమన్ కారణంగానే సినిమా వాయిదా పడినట్లు చెబుతున్నారు.

సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న బాలకృష్ణ.. ఇటీవల నిమ్మకూరుకు వెళ్లి తన తల్లిదండ్రులు ఎన్టీఆర్ – బసవతారకం విగ్రహాలకు నివాళులర్పించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా తన సినిమాల గురించి బాలయ్య మాట్లాడుతూ.. "అఖండ–2 రాబోతోంది. సెప్టెంబర్ 25న రావడం లేదు. డేట్ త్వరలోనే చెప్తాం. డిసెంబర్ మొదటి వారంలో వస్తుంది. ఈ సినిమా కోసం తనకిచ్చిన టైమ్ సరిపోదన్నాడు థమన్. మొదటి భాగానికే సబ్ వూఫర్స్ పేలిపోయాయి. ఇక ఈ సినిమా ఎలా ఉంటుందో ఆలోచించండి. అఖండకు రెట్టింపు కాదు, దానికి 50 ఇంతలు ఉంటుంది. మంచి ఉద్దేశ్యంతో సినిమా తీశాం" అని అన్నారు.



# టార్గెట్ అన్ని రూ.వేల కోట్లా?





తెలుగు సినిమాకి అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చిన దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి . 'బాహుబలి' సిరీస్‌తో పాన్ ఇండియా రేంజులో మెరిసిన ఆయన 'ఆర్ఆర్ఆర్'తో ఆస్కార్ రేంజుకి చేరుకున్నాడు. ఇప్పటివరకు కెరీర్లో ఓటమి ఎరుగని రాజమౌళి, ప్రస్తుతం మహేశ్‌బాబుతో ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫారెస్ట్ అడ్వంచర్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఆఫ్రికా దేశాల్లోని అడవుల్లో జరుగుతోంది. ఈ సందర్భంగా కెన్యా దేశ మంత్రి ముసాలియా ముదావాదిని రాజమౌళి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదావది ఈ చిత్రం గురించి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. 120 కంటే ఎక్కువ దేశాల్లో విడుదల కానున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా వంద కోట్ల మంది ప్రేక్షకులకు చేరువ కానుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే 'SSMB29' గురించి ఓ ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. ఈ మూవీ టార్గెట్ రూ.10వేల కోట్ల అని తెలుస్తోంది. ఇప్పటివరకు తెలుగు ప్రేక్షకులకి పాన్ ఇండియా అనే మాటే తెలుసు. ఈ చిత్రం ద్వారా రాజమౌళి పాన్ వరల్డ్‌ని పరియం చేయనున్నాడు. కెన్యా మంత్రి చెబుతున్నట్లు ఈ చిత్రం 100 కోట్ల మందికి చేరువ అయ్యిందంటే టిక్కెట్‌కి కనీసం 100 రోజులు వేసుకున్నా రూ.10వేల కోట్ల రావడం గ్యారంటీ అని చెప్పొచ్చు. ఇదే నిజమైతే 'SSMB29' హాలీవుడ్ చిత్రాలనే దాటేసేలా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ సుమారు రూ.1200 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. భారతీయ సినీ చరిత్రలో ఇప్పటివరకు ఈ స్థాయిలో తెరకెక్కుతోన్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం.

రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' సిరీస్ చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా రూ.2500 కోట్లకు పైగా వసూలు చేసింది. అలాగే 'ఆర్ఆర్ఆర్' మూవీ రూ.1300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. ఈ రెండు సినిమాల బడ్జెట్ రూ.500 కోట్లలోపే ఉండటం గమనార్హం. పైగా అవన్నీ పాన్ ఇండియా భాషల్లో కేవలం కొన్ని దేశాల్లోనే రిలీజ్ అయ్యాయి. అయితే ఇప్పుడు యూనివర్సల్ కాన్సెప్ట్‌తో రూ.1200 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న 'SSMB29' చిత్రాన్ని 120 దేశాల్లో 100 కోట్ల మంది చూసేలా రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నాడు.

రాజమౌళి ప్లాన్ వర్కౌట్ అయితే రూ.10వేల కోట్ల టార్గెట్ పెద్ద కష్టమేమీ కాదని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ భారీ ప్రాజెక్టును గ్లోబల్‌గా ప్రమోట్ చేయడానికి హాలీవుడ్ ప్రముఖ ఏజెన్సీలతో రాజమౌళి ఒప్పందం చేసుకున్నారు. ప్రచార కార్యక్రమాల నుంచి రిలీజ్ అయ్యేంత వరకు అన్ని పనులు అంతర్జాతీయ స్థాయిలో చేపట్టనున్నారు. మొత్తానికి ఒక తెలుగు చిత్రం ద్వారా రాజమౌళి హాలీవుడ్‌కి వణుకు పుట్టించడం ఖాయమని అంటున్నారు.

# మురుగదాస్‌ని ఆకాశానికెత్తేస్తోన్న కోలీవుడ్

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగ దాస్‌కి తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంది. ఆయన తీసిన 'గజిని' మూవీకి టాలీవుడ్ ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టడ ంతో ఆ వెంటనే చిరంజీవితో 'స్టాలిన్' మూవీ తీసే ఛాన్స్ కొట్టేశారు. ఆ చిత్రం యావరేజ్‌గా నిలిచినా మెగా ఫ్యాన్స్‌కి మాత్రం తెగ నచ్చేసింది. 'గజిని' రీమే క్‌తో బాలీవుడ్‌లోనూ బ్లాక్‌బస్టర్ అందు కున్నాడు. ఆ తర్వాత సెవెన్త్ సెన్స్, తుపాకీ చిత్రాలతో మరింత స్టార్‌డమ్ వచ్చినా అక్కడి నుంచే ఆయన డౌన్‌ఫాల్ మొదలైంది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ఎంతో నమ్మకంతో ఛాన్స్ ఇవ్వగా 'స్పైడర్'తో నిరాశ పరిచాడు. ఆ చిత్రం డిజా స్టర్ కావడంతో టాలీవుడ్, కోలీవుడ్‌లో ఆయన్ని పట్టించుకునేవారే కరువయ్యారు.

దీంతో రూటు మార్చి బాలీవుడ్‌కి వెళ్లిన ఆయన సల్మాన్‌ఖాన్, రష్మిక మందానా జంటగా



'సికిందర్' తెరకెక్కిం చాడు. ఎన్నో అంచనాల మధ్య ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. మురుగదాస్‌పై బాలీవుడ్ తీవ్రంగా మండిపడింది. తనపై వచ్చిన ఆరోపణ లపై మురుగదాస్ ఘాటుగానే స్పందించారు. ' ఈ స్టోరీ నా హృదయా నికి చాలా దగ్గరగా ఉన్నా నేను బాగా తీయలేకపోయాను. గజినీ రీమేక్ మూవీ అయినా బాగానే ఆడింది. సికిందర్ స్ట్రయిట్ సినిమా. కానీ అక్కడ నాకు కమాండింగ్ యూనిట్ లేకుండా పోయి ంది. నేను ముందుగా అనుకున్న కథని మార్చేశారు. అందువల్లే సికిందర్ వైఫల్యానికి నేను బాధ్యత వహించను' అని చెప్పుకొచ్చారు.

# నాగ చైతన్య 16 ఏళ్ల సినీ ప్రయాణం..

లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు మనవడిగా, కింగ్ నాగార్జున కొడుకుగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టారు నాగ చైతన్య. 'జోష్' అనే సినిమాతో హీరోగా పరిచయమయ్యారు. దిల్ రాజు నిర్మాణంలో వాసు వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం 2009 సెప్టెంబర్ 5వ తేదీన విడుదలైంది. అంటే ఈ సినిమా వచ్చి నేటికి పదహారేళ్లు గడిచిపోయింది. టాలీవుడ్ లో చైతూ 16 ఏళ్ల సినీ కెరీర్ పూర్తి చేసుకున్న సందర్భంగా అభిమానులు, నిర్మాణ సంస్థలు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేస్తున్నారు. అక్కినేని నాగచైతన్య తన 16 ఏళ్ల కెరీర్ లో 23 సినిమాల్లో నటించారు. ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ తో వచ్చినప్పటికీ, స్క్రిప్ట్ సెలక్షన్ లో వైవిధ్యం చూపిస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. అభిమానులు యువసామ్రాట్ అని పిలుచుకునే స్థాయికి చేరుకున్నారు. చైతూ ప్రస్తుతం కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో NC 24 అనే వర్కింగ్ టైటిల్ తో ఓ సినిమా చేస్తున్నారు. ఇదొక పాన్ ఇండియా మూవీ. ఇప్పటికే రిలీజైన మేకింగ్ వీడియో ఆకట్టుకుంది. తాజాగా సరికొత్త పోస్టర్ ను పంచుకున్నారు. "16 సంవత్సరాల ఛార్మ్. 23 అద్భుతమైన సినిమాలు. ఈ ప్రత్యేక మైలురాయికి చేరుకున్నందుకు మా హీరో నాగ చైతన్యకి అభినందనలు. మీ జర్నీలో భాగమైనందుకు గర్వంగా ఉంది. NC 24 మ్యాజికల్ వరల్డ్ ను చూపించడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం. షేర్ చేసిన పోస్టర్ లో చైతన్య గుహల మధ్య స్పార్కింగ్ లైట్ పట్టుకొని నిలబడి ఉన్నారు. సెటప్ అంతా చూస్తుంటే అతను దేని కోసమో అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి 'వృష కర్మ' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లుగా టాక్ నడుస్తోంది. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# అక్కినేని హీరోతో మరోసారి మీనాక్షి



సినీ ఇండస్ట్రీలో అదిగో పులి అంటే అదిగో తోక అనే బ్యాచ్ ఎక్కువగా ఉంటారు. ఎవరైనా హీరో హీరోయిన్లు వరుస చిత్రాల్లో నటించినా, ఎక్కడైనా రెండు మూడుసార్లు కనిపించినా వాళ్లిద్దరి మధ్య ఏదో రిలేషన్ ఉందని పుకార్లు సృష్టిస్తుంటారు. బాలీవుడ్‌తో పోలిస్తే టాలీవుడ్‌లో ఇలాంటి రూమర్స్ తక్కువే అయినా కొందరు దీనికి బలవుతుంటారు. హీరో సుశాంత్ , మీనాక్షి చౌదరి మధ్య ఏదో నడుస్తోందని కొన్నాళ్లుగా వార్తలు గుప్పుమంటున్నాయి. వీళ్లిద్దరు తరుచూ కలుస్తుంటారని, త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్నారని కొంతకాలంగా వార్తలొస్తున్నాయి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మీనాక్షికి ఆ మూవీ హీరో అయిన సుశాంత్‌తో మంచి స్నేహం ఉంది. ఆ తర్వాత సుశాంత్ హీరో నుంచి క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారిపోగా మీనాక్షి మాత్రం వరుస ఆఫర్లతో క్రేజ్ తెచ్చుకుంది. ఆమె కెరీర్లోనూ ఎన్నో ఫ్లాపులున్నా 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ అందుకుంది. అయితే ఈ చిత్రం తర్వాత కూడా ఆమె కెరీర్ స్పీడ్ అందుకోలేదు. సుశాంత్‌తో తనకున్న బంధంపై వచ్చే రూమర్లను మీనాక్షి చాలాసార్లు ఖండించింది. తామిద్దరం మంచి ఫ్రెండ్స్ మాత్రమేనని, అంతకుమించి ఏమీ లేదని చెప్పినా రూమర్స్ మాత్రం ఆగలేదు.

తాజాగా సుశాంత్‌తో ఎయిర్‌పోర్టులో కనిపించింది మీనాక్షి చౌదరి. ఇద్దరు చాలా క్లోజ్‌గా మాట్లాడుకుంటూ నడుస్తోన్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో మీనాక్షి చౌదరి తన ముఖానికి మాస్క్ వేసుకొని హ్యాండ్ బ్యాగ్‌తో కనిపించగా.. సుశాంత్ లగేజ్ ట్రాలీతో పాటు మరో బ్యాగ్ చేత్తో పట్టుకుని నడుస్తున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దీంతో వీరిద్దరి గురించి మళ్లీ పుకార్లు షికారు చేస్తున్నాయి. మరి ఇప్పుడైనా ఈ జంట తమ మధ్యనున్న రిలేషన్ గురించి మరోసారి క్లారిటీ ఇస్తారా.. లేదా మీకు తోచినట్లు ఊహించుకోండని పట్టించుకోవడం మానేస్తారా చూడాలి.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌కి మీనాక్షికి లక్కీగా మారిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ నుంచి వచ్చిన 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్' చిత్రాల్లో ఆమె నటించింది. ముఖ్యంగా లక్కీ భాస్కర్‌లో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఆమె చేతిలో నవీన్ పోలిశెట్టితో 'అనగనగా ఒక రాజు' చిత్రంలో నటిస్తోంది. ఈ మధ్య కాస్త గ్యాప్ తీసుకున్న జపాన్ వెళ్లిన ఈ బ్యూటీ అక్కడి దిగిన ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో షేర్ చేసింది. తాజాగా ఎయిర్‌పోర్టులో సుశాంత్‌తో కనిపించి మరోసారి గాసిప్స్‌కి ఊతమిచ్చింది.

# 'ఓజీ'పై అదిరిపోయే అప్‌డేట్

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ' ఓజీ '. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహించాడు. 'రన్ రాజా రన్', 'సాహో' చిత్రాలతో మెప్పించిన సుజీత్‌ఈ మూవీలో పవన్‌ని ఎలా చూపిస్తాడోనని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ విలన్‌రోల్ పోషిస్తున్నాడు. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, ప్రకాష్‌రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఫస్ట్‌లుక్, గ్లింప్స్, టీజర్లకు అనూహ్యమైన రెస్పాన్స్ రాగా.. ఈ మూవీ నుంచి ప్రతి అప్‌డేట్ ఫ్యాన్స్‌కి కిక్కిస్తోంది. ఇటీవల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్ మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ మొదలు కాగా గత రికార్డులన్నింటినీ చెరిపేస్తూ టిక్కెట్స్ భారీగా సేల్ అవుతున్నాయి.

రిలీజ్ దగ్గర పడుతున్న కొద్దీ 'ఓజీ'కి సంబంధించి అదిరిపోయే అప్‌డేట్లు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా వినిపి స్తోన్న న్యూస్ ప్రకారం పవన్ కళ్యాణ్ ఇందులో డ్యుయెల్ రోల్‌లో కనిపిం చనున్నాడట. ఇందులో ఒకటి గ్యాంగ్‌స్టర్ రోల్ కాగా.. మరొకటి ఎమోషనల్‌గా సాగే పాత్రట. పవన్ కళ్యాణ్ తన కెరీర్లో ఇప్పటివరకు ద్విపాత్రాభినయం చేయలేదు. దీంతో ఈ న్యూస్ ఇప్పుడు వైరల్ అవుతోంది. పవన్ నిజంగా డ్యుయెల్ రోల్ చేస్తే 'ఓజీ'పై మరింత హైప్ క్రియేట్ కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. అదేరోజు నందమూరి బాలకృష్ణ 'అఖండ 2' రిలీజ్ కావాల్సి ఉండగా వాయిదా పడింది. దీంతో సింగిల్‌గానే రానుండటం 'ఓజీ'కి కలిసి రానుంది. నిజానికి 'ఓజీ' మూవీ ఎప్పుడో రిలీజ్ కావాల్సి ఉంది. అయితే పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో షూటింగ్ ఆలస్యం కావడంతో సినిమా పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. మొత్తానికి పవన్ వీలు చూసుకుని షూటింగ్ పూర్తి చేయడంతో మేకర్స్ ఊపిరి పీల్చుకున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నింటికీ శరవేశంగా పూర్తిచేసి సెప్టెంబర్ 25న రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 'హరిహర వీరమల్లు'తో ఫ్యాన్స్‌ని నిరాశపరిచినా పవన్ కళ్యాణ్.. 'ఓజీ'తో ఫుల్ మీల్స్ పెట్టడం ఖాయంగా కనిపిస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,